ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

5
పల్నాడు జిల్లా వార్తలు
గురువారం 14 ఆగస్టు 2025

నేడు పాఠశాలలకు సెలవు

భారీవర్షాల నేపథ్యంలో, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ తెలిపారు. అన్ని యాజమాన్య, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు వర్తిస్తుందని చెప్పారు.


క్రోసూరు : దొడ్లేరులో గృహాల్లోకి చేరిన వరద నీరు


● అమరావతి : నదిని తలపిస్తున్న యండ్రాయి వాగు


పెదకూరపాడు: లింగంగుంట్ల మధ్య రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు



వర్ష బీభత్సం

జిల్లా వ్యాప్తంగా ముంచెత్తిన వాన

- కుంభవృష్టితో జన జీవనం అస్తవ్యస్తం
- ఉప్పొంగిన వాగులు.. స్తంభించిన రాకపోకలు
- లోతట్టు ప్రాంతాలు సహా పలు గ్రామాలు జలదిగ్బంధం

ఆకాశానికి చిల్లుపడిందా.. మేఘాలు నీటిని కుమ్మరిస్తున్నాయా.. అన్నట్లుగా మంగళవారం అర్ధరాత్రి, బుధవారం సాయంత్రం జిల్లాలో వర్ష బీభత్సం సృష్టించింది. గంటల తరబడి ఏకధాటిగా కురిసిన వర్షంతో జనం వణికిపోయారు. కుండపోత వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. జిల్లా అంతటా భారీ వర్షాలు కురిశాయి. కొన్ని మండలాల్లో కుండపోత వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు పలు పట్టణాలు, ప్రధాన రహదారులను వాన నీరు ముంచెత్తింది. మంగళవారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో నిద్రలో ఉన్న వారు కూడా వణికిపోయారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో ఏమి జరుగుతుందోనని ప్రజలు భీతిల్లిపోయారు. బుధవారం ఉదయం కొన్ని ప్రాంతాల్లో తెరిపిచ్చినా సాయంత్రం మళ్లీ వరుణుడు వణికించాడు. తెరిపి ఇవ్వకుండా కురిసిన వర్షంతో వాగులు, డ్రెయిన్లు, కాల్వలు పొంగి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. పట్టణాల్లోని శివారు కాలనీలు, లోతట్టు ప్రాంతాలతో పాటు పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలు ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వాన నీటి ముంపుతో పంట పొలాలు సైతం తటాకాలను మరిపిస్తున్నాయి. పలు మండలాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. మరో మూడు రోజులు ఇదేరీతిన వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు అటు రైతులను, ఇటు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

మరిన్ని కథనాలు 8లో..

ఇద్దరు మృతి

రాజుపాలెం మండలంలోని కొండమోడు సమీపంలోని కోతుల వాగులో 45 ఏళ్ల వ్యక్తి మృతదేహం బుధవారం కొట్టుకు వచ్చింది. ఇతడి వివరాలు తెలియ లేదు. నంబూరులో వాగు ఉధృతికి అదే గ్రామానికి చెందిన నేలపాటి భరత్(14) గల్లంతయ్యాడు. స్థానిక జడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదుతున్న బాలుడు వాగును చూసేందుకు వెళ్లి జారిపడి కొట్టుకుపోగా గజ ఈతగాళ్లు మృతదేహాన్ని వెలికితీశారు.

పెదకూరపాడు - అబ్బరాజుపాలెం గ్రామాల మధ్యలోని లోలెవల్ చప్టా వద్ద తెల్లవారు జామున ద్విచక్ర వాహనంపై వెళుతున్న సాగర్, సన్నీ అనే ఇద్దరు యువకులు వాగులో కొట్టుకుపోయారు. వారిని పోలీసులు రక్షించారు.


మృతి చెందిన నేలపాటి భరత్


గుర్తు తెలియని మృతదేహం


రెంటచింతల : పాలువాయి గ్రామం వద్ద పొంగుతున్న పిల్లి వాగు


అమరావతి ప్రాంతంలో నీటి మునిగిన పత్తి పొలాలు


సత్తెనపల్లి : అచ్చంపేట రోడ్డులో కూలిన భారీ వృక్షం


● అమరావతి ధ్యానబుద్ధ వద్ద కృష్ణమ్మ పరవళ్లు


● దొడ్లేరు వద్ద వాగును పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు


సత్తెనపల్లి: నందిగామ వద్ద లోలెవల్ చప్టాపై ప్రవహిస్తున్న వర్షపు నీరుకు అడ్డుపడిన గుర్రపుడెక్క


మాచవరం : నాగేశ్వరపురం తండా వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పిల్లేరు వాగు

జిల్లా స్థాయిలో.. కంట్రోల్ రూమ్ 0864 - 7252999

జిల్లా.. జలదిగ్బంధం

(నరసరావుపేట - ఆంధ్రజ్యోతి)

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లా అంతటా జలదిగ్బంధంగా మారింది. అనేక ప్రాంతాల్లో పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. దీంతో జిల్లా కేంద్రం నరసరావుపేటతో పాటు పలు పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు తీవ్రంగా ఇక్కట్లకు గురయ్యారు. ఇళ్లలో చేరిన నీటిని బయటకు పంపించేందుకు అష్టకష్టాలు (మిగతా 6వ పేజీలో)

నిండుకుండల్లా జలాశయాలు

ఇప్పటికే జలాశయాలు నిండుకుండల్లా ఉన్నాయి. రెండు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలతో ఎగువ నుంచి వరద పోటెత్తుతోంది. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 2,28,141 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో బుధవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. భారీ వర్షాలకు ఎత్తిపోతల జలకళను సంతరించుకుంది. 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు దుముకుతూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది పరవళ్ల తొక్కుతోంది. దీంతో అధికారులు బ్యారేజి 70 గేట్లను పూర్తిగా ఎత్తి వరదనీటిని సముద్రంలోకి విడుదల చేశారు.


26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు


హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక

హార్బర్‌లో 3వ నెంబర్ హెచ్చరిక

రేపల్లె: బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారడంతో భారీ వర్షాలు పడుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. ఈ క్రమంలో నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికను ఎగురవేసినట్లు పోర్టు అధికారులు తెలిపారు. సముద్రం లో వేట చేసే పరిస్థితి లేకపోవడంతో మత్స్యకారులు హార్బర్‌కు చేరారు. మత్స్యకారలు వేటకు వెళ్లరాదని అధికారులు సూచించారు.


సత్తెనపల్లిలోని న్యాయస్థాన భవనాల ప్రాంగణంలో నిలిచిన వర్షం నీరు


సత్తెనపల్లిలోని చల్లా వారి వీధిలో నాగమల్లేశ్వర రావుకు చెందిన గృహం కూలింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం
- వైసీపీ నేత అంబటి మురళిపై ఫిర్యాదు

సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా **గుండా శివయ్య**
- ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ చంద్రమోహన్

పాత బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

23న వాహనాల వేలం
6

ఆశలు వెల్లివిరిసేలా
- ఆశా వర్కర్లపై కూటమి ప్రభుత్వం వరాల జల్లు
- పూర్తి వేతనంతో కూడిన ఆరునెలల ప్రశూతి సెలవులు
- 62 ఏళ్ళ వరకూ విధులు

బాల్యం ఆరంభ దశలోనే బలమైన పునాది పడాలి
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి
8

అమరావతిలో బసవతారకం హాస్పటల్

భూమి పూజ చేసిన చైర్మన్ బాలకృష్ణ ● హాజరైన స్పీకర్, మంత్రులు

తుళ్లూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : అమరావతిలో బసవతారకం ఇండో - అమెరికన్ హాస్పటల్ నిర్మాణానికి రాజధాని గ్రామం తుళ్ళూరు వద్ద బుధవారం ఉదయం ఆసుపత్రి చైర్మన్ సినీ నటుడు బాలకృష్ణ భూమి పూజనిర్వహించారు. ఈ సందర్భంగా మాటాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజధానిలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ అభివృద్ధి చేస్తోందన్నారు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో అధిక నాణ్యత క్యాన్సర్ చికిత్సను ఇతర ప్రాంతాలకు విస్తరించడమే కాకుండా అవసరమైన చోట ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిబద్ధతతో పని చేస్తుందన్నారు. 21 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆసుపత్రి 500 పడకల సామర్థ్యంతో 750 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. 2028 నాటికి ఆపరేషన్లు ప్రారంభమవుతాయనే అంచనాతో ఉన్నామన్నారు. రెండో విడతలో ఆసుపత్రిని 1000 పడకలకు పెంచుతామన్నారు. సంస్థకు దాతలు, భాగస్వాములు, శ్రేయోభిలాషులు , కమ్యూనిటీ సభ్యులు అందిస్తున్న నిరంతరాయమైన మద్దతు తెలిపిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బాలకృష్ణ అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, మున్సిపల్ శాఖ మంత్రి పీ నారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాదిగ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్, ఉండవల్లి శ్రీదేవి, ఆంధ్ర ప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఛైర్మన్, అమరావతి డెవలెప్మెంట్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీ పార్థసారథి, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, డాక్టర్ దత్తాత్రేయుడు నోరి, డాక్టర్ పోలవరపు రాఘవరావు, డాక్టర్ గడ్డం దశరథ రామిరెడ్డి, శ్రీ జెయస్ ఆర్ ప్రసాద్, నారా బ్రాహ్మణి ట్రస్టు బోర్డు సభ్యులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.


శిలాఫలకం వద్ద మాట్లాడుతున్న బాలకృష్ణ, డాక్టర్లు

మంగళగిరిలో బ్రాహ్మణి
- చేనేతల సాధక బాధకాలపై ఆరా
- ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

8


కాజ కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళలతో మాట్లాడుతున్న బ్రాహ్మణి

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034. మరియు బ్రాంచి ఆఫీస్ మెయిన్ రోడ్డు, వినుకొండ.

శ్రీ దొడ్డ శ్రీనివాసరెడ్డి గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నందలి నిబంధనలతో చదవకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ, ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్' (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీన పర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు ది.19-09-2025న ఉ॥ 11-00 గం. నుండి మ. 1.00 గం. మధ్య ఈ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది లానే" ప్రాతిపదికన విక్రయించబడును. ఋణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు పెంపుదల దిగువనీయబడినవి.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదారులు /తనఖాదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేదీ & విధం	శ్రీ దొడ్డ శ్రీనివాస రెడ్డి గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండీ) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేదీ
1. కార్తికేయ రైస్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: దొడ్డ శ్రీనివాస రెడ్డి, డోర్ నెం. 31-184, మిర్చి యార్డ్ దగ్గర, ఏనుగుపాలెం రోడ్డు, వినుకొండ (పోస్ట్ & మండలం), గుంటూరు జిల్లా. 2. దొడ్డ శ్రీనివాస రెడ్డి, తండ్రి: పెద యోగి రెడ్డి, డోర్ నెం. 1-141, మెయిన్ బజార్, విఠంరాజు పల్లి, గుంటూరు జిల్లా-522647. 3. దొడ్డ మహేశ్వరి, భర్త: శ్రీనివాస రెడ్డి, డోర్ నెం. 1-141, మెయిన్ బజార్, విఠంరాజు పల్లి, గుంటూరు జిల్లా-522647. 4. రంగుల శ్రీను, తండ్రి: విశ్వనాథం, డోర్ నెం. 1-479, విఠంరాజుపల్లి (పోస్ట్), వినుకొండ (మండలం), గుంటూరు జిల్లా-522647.	చెల్లించాల్సిన మొత్తం రూ. 35,73,557/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన మరియు అన్ని ఇతర ఖర్చులతో సహా. క్రింద లోన్ అకౌంట్ నెం. VNKN3TF2201310004 డిమాండ్ నోటీసు తేది.05.06.2024.	12-09-2024 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు ఆస్తుల అమ్మకానికి ఉద్దేశించిన ప్రకటన తేదీ: 17.04.2025	గతంలో గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ జిల్లా, వినుకొండ మండలం, విఠంరాజు పల్లి గ్రామ పంచాయతీ ఏరియా, బ్రాహ్మణపల్లి గ్రామంలోని డి.నెం. 192-3సి మరియు తదుపరి సబ్ డివిజన్ ప్రకారం డి. నెం. 192-3సి బ్రాహ్మణపల్లిలో ఉన్న విస్తీర్ణంలో ఎకరా 0.94 సెంట్లు లేదా 4549.6 చదరపు గజాల స్థలంలో తూర్పు వైపు దారి కోసం వదిలిపెట్టిన 388.88 చదరపు గజాలు మినహాయించగా మిగిలిన 4160.72 చదరపు గజాల వ్యవసాయేతర భూమి. హద్దులు: తూర్పు: డి. శ్రీనివాస రెడ్డి గారు వదిలిపెట్టిన దారి, దక్షిణం: దొడ్డ వెంకట రామి రెడ్డి గారి భూమి, పడమర: దొడ్డ బ్రహ్మ రెడ్డి, రాజా రెడ్డి గారి స్థలం, ఉత్తరం: షేక్ మస్తాన్ మొదలైన వారి భూమి. పైన పేర్కొన్న వాటిలో 4160.72 చదరపు గజాల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. వినుకొండలో డాక్యుమెంట్ నెం.లు.8377/2012 మరియు 8734/2021 లలోని 'సి' షెడ్యూల్‌లో రెండవ ఐటమ్‌గా ఉన్నది).	క్రింద ఇవ్వబడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: బాంద్రా, కుర్లా కాంప్లెక్స్, ముంబాయి -400710 అకౌంట్ నెం. 23001020000 5265 IFSC కోడ్ : UTIB0000230	19.09.2025 సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 1.00 గం.ల వరకు	అధికృత అధికారి: శ్రీ ఎం. కాశీవీరాంజనేయులు, సెల్ నెం: 9885888929. పి. బాషా సెల్ నెం: 9059819351. కస్టమర్ కేర్: 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేదీ: 15.09.2025, సమయం: ఉ.11.00 గంల నుండి సా. 5.00 గం. వరకు

రిజర్వ్ ధర: రూ. 80,92,000/- ధరావత్తు మొత్తం: రూ. 8,09,200/-
బిడ్ పెంపుదల: రూ. 10,000/- మరియు అలాంటి గుణిజాలలో గల పెంపుదల, ధరావత్తు సమర్పించుటకు చివరి తేదీ: 17.09.2025, సమయం : ఉ. 10 గం నుండి సా. 5 గం.ల వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6), రూల్ 9(1) క్రింద 30 రోజుల చట్టబద్ధ ప్రకటన

ఈ-వేలం తేది అనగా ఈ-వేలం ప్రకియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 19-09-2025 లోగా పైన తెలిపిన మొత్తములో పాటు చెల్లింపు తేదీ నాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేస్తున్నాము.
ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం. 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, ఎం. కాశీవీరాంజనేయులు, సెల్ నెం: 9885888929., నందు సంప్రదించగలరు.
మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం : గుంటూరు, తేదీ: 08.08.2025. సం/- (అధీకృత అధికారి)

(5వ పేజీ తరువాయి)

పడుతున్నారు. భారీ వర్షాలు పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. పొలాల్లో నీరు నిలిచి పంటలు నీటిలో నానుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్తెనపల్లి మండలంలోని అనుపాలెం వద్ద వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గుంటూరు-పిడుగురాళ్ల మధ్య వాహనాల రాకపోకలను నిలిపివేసి నరసరావుపేట మీదగా మళ్లించారు. నక్కల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరస - గుంటూరు మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సత్తెనపల్లితో పాటు 75 తాళ్లూరు, పాటిబండ్ల గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో ఇళ్లలోని వర్షపు నీరు చేరింది. అమరావతి- గుంటూరు రహదారిలోని నరుకుళ్లపాడు - యండ్రాయి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అమరావతి మండలం పెద్దమద్దూరు వద్ద వాగు వంతెనపై నీరు చేరడంతో అమరావతి - విజయవాడల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. అచ్చంపేట విద్యుత్ కేంద్రం, జలవనరుల శాఖ భవనంలోకి నీరు చేరింది. క్రోసూరు మండలం దొడ్లేరు, అచ్చంపేటలను వరద నీరు చుట్టుముట్టింది. మాచవరం మండలంలో పిన్నెల్లి, వేమవరం, పీలేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. నాగేశ్వర తండా, పిల్లుట్ల, శ్రీరుక్మిణీపురం, బెల్లకొండ మండలంలోని పాపయపాలెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రొంపిచర్ల మండలంలో ఓగేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

జిల్లా.. జలదిగ్బంధం



అమరావతిలో ఇళ్లను చుట్టుముట్టిన నీరు

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అధికారులతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నోడల్ అధికారులు మూడు రోజులపాటు మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. కాల్వలు, కల్వర్టులవద్ద మూడు రోజులూ కాపలా ఉంచాలన్నారు. నీరు పారే సమయంలో వాటిపై నుంచి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆస్పత్రుల్లో అవసరమైన మందులు, సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లోనే ఉండాలని వైద్యారోగ్యశాఖను ఆదేశించారు. జిల్లా స్థాయిలో పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ 08647252999 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ఈ నెంబర్ కాల్ చేసి తెలియజేయాలన్నారు.

ఐదు మండలాల్లో కుండపోత..

పెదకూరకూరపాడు మండలంలో 165.02, అచ్చంపేట 130.8, దాచేపల్లి 122, సత్తెనపల్లి 117.5, బెల్లంకొండ 96.8, మాచవరం 95.8, క్రోసూరు 90.4, పిడుగురాళ్ల 84.5, రాజుపాలెం 80.6,మాచర్ల 64.2, వెల్దుర్తి 19.6, దుర్గి 48.6, రెంటచింతల 40.8, గుర జాల 58.2, కారంపూడి 32.6, నకరికల్లు 38.0 బొల్లా పల్లి 28.6, వినుకొండ 37.4, నూజెండ్ల 38.4 శావ ల్యాపురం 35.2, ఈపూరు 35.2, రొంపిచర్ల 55.4, నరసరావుపేట 49.5, ముప్పాళ్ల 52.2, చిలకలూరిపేట 38.8, యడ్లపాడు మండలాల్లో 26.4 మీమీ వర్షపాతం నమోదైంది.

వాగులను పరిశీలించిన కలెక్టర్

క్రోసూరు మండలం దొడ్లేరు - హసానాబాద్ గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న వాగును, కంభంపాడులో చప్టాల పై ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపు నీటిని కలెక్టర్ అరుణ్ బాబు బుధవారం అధికారులతో కలసి సందర్శించారు. ఆయన వెంట ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, పలు శాఖల అధికారులు ఉన్నారు. పెదకూరపాడు మండలం నుంచి పాటిబండ్ల వెళ్ళే పంచాయతీ రాజ్ రోడ్డులో 30 పడకల ఆస్పత్రి వద్ద ఉన్న చప్టా పక్కనే గండి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

46,990 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 44,179 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 46,990 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,010 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	9500	13400	334	9500	13500
నెంబరు. 5	10000	13300	నెంబరు. 5	10000	13400
273	---	----	273	----	----
341	10000	14200	341	11000	14800
4884	----	----	4884	----	----
సూపర్ 10	10000	13,200	**ఏసీ స్పెషల్ వెరైటీ**		
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			షార్-1	10000	14200
తేజ	10000	14100	సింటెంటా బ్యాడిగి		
షార్క్-1	-----	----	5531	10000	12500
బ్యాడిగి	10000	13000	ఆర్మూరు	10200	13000
దేవనూరు డీలక్స్	10000	13000	తాలుకాయలు	5000	7300
ఆర్మూరు	9800	11200			

పాత బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారికి పాత బిల్లులు చెల్లించి ఆదుకునేందుకు నిర్ణయం తీసుకున్న మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఎంఎన్ఆర్ ఈజీఎస్ అధికారులు సిబ్బందితో బుధవారం ఉదయం చీఫ్ విప్ కార్యాలయంలో జరి గిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జీవీ పాల్గొని మా ట్లాడారు. 2014-2019 మధ్యకాలంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, డంపింగ్ యార్డులు, గోకుల షెడ్లు పలు అభివృద్ధి పనులు చేసినవారికి అరాచక వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా నష్టపోయి అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వారి కష్టాలను నష్టాలను తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి పాత బిల్లులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పాత బిల్లులు చెల్లించుటకు వెంటనే వాటి వివరాలు పంపవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు వివరించారు. పల్నాడు జిల్లాలో మొత్తం 3904 పనులకు రూ.80 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని, వినుకొండ నియోజకవర్గంలో జరిగిన 1054 పనులకు సంబంధించి రూ.26 కోట్ల 72 లక్షల బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం బిల్లులు రావలసిన వారు ఆయా మండలాల పంచాయతీరాజ్ ఏఈ, ఎంఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలను సంప్రదించి చేసిన వర్క్ ఐడీ నెంబర్ పెండింగ్ బిల్లు లిస్టులో పరిశీలించి లిస్టులో లేనియెడల వెంటనే నమోదు చేయించుకోవాల్సిందిగా జీవీ ఆంజనేయులు కోరారు. సమావేశానికి పల్నాడు జిల్లా డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, ఏపీడీ బూసిరెడ్డి, ఎంఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా గుండా శివయ్య

ఉత్తర్వులు జారీ చేసిన దేవదాయ కమిషనర్ చంద్రమోహన్



రెంటచింతల,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సత్రశాల ఆలయ దేవస్థానం ఛైర్మన్‌గా జెట్టిపాలెం గ్రామానికి చెందిన గుండా వెంకట శివయ్యను నియమిస్తూ దేవదాయశాఖ కమిషనర్ కే రామచంద్రమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వ్యక్తిగత సహాయకుడు పంగులూరి పుల్లయ్య చెప్పారు. ఈయనతో పాటు 7 గురు సభ్యులను కూడా నియమించారు. కంచనపల్లి బ్రహ్మయ్య, పోట్ల పద్మ, దొడ్డా నారాయణ, సురభి శైలజ, గుమ్మడెల్ల పుష్పావతి, భువనగిరి ఆంజనేయశర్మ, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా పూజారి శివయ్య శర్మను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు.

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్యవైశ్య వర్గానికి చెందిన శివయ్యను నియమించడం పట్ల ఆర్య వైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రెంటచింతల శివాలయం ఛైర్మన్‌గా కూడా ఆర్యవైశ్య వర్గానికి చెందిన కొత్త గోపాలరావును నియమించడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

23న వాహనాల వేలం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పన్నులు చెల్లించకుండా రవాణా శాఖ అధికారుల దాడులలో పట్టుబడి, నిర్బంధంలో ఉన్న వాహనాలకు ఈ నెల 23న వేలం నిర్వహిస్తున్నట్టు డీటీసీ సీతారామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌జీవీ, మోటారు సైకిల్స్, కార్లు, మ్యాక్సీక్యాబ్‌లు మొత్తం 31 వాహనాలను వేలంలో ఉంచుతున్నట్టు తెలిపారు. సంబంధిత యజమానులు, ఫైనాన్షియర్లు చెల్లించాల్సిన పన్నులు, ఇతర జరిమానాలను 22వ తేదీలోపు చెల్లించి వాహనాలను తీసుకోవాలన్నారు. లేని పక్షంలో 23న మధ్యాహ్నం 2 గంటలకు వేలం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

● వైసీపీ నేత అంబటి మురళిపై ఫిర్యాదు



ఆత్మహత్యాయత్నం చేసుకున్న పాల్ రాజు స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న రూరల్ పోలీసులు

పొన్నూరుటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మండలం ఆలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పౌలు రాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పొన్నూరు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పౌలు రాజును బుధవారం రూరల్ పోలీసులు విచారించి స్టేట్మెంట్ రికార్డు చేశారు. ఆలూరు గ్రామానికి చెందిన పౌల్ రాజు అతని భార్య వెంకటేశ్వరమ్మ మధ్య ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. దీంతో వెంకటేశ్వరమ్మ ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వెళ్లి పౌల్‌రాజుపై ఫిర్యాదు చేసింది. అయితే తమ కుటుంబ తగాదాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకొని భార్యాభర్తల మధ్య విభేదాల సృష్టించి వీటన్నింటిని స్థానిక ఎమ్మెల్యేకు ఆపాదించేలా వైసీపీ నాయకుడు అంబటి మురళీకృష్ణ ప్రయత్నిస్తున్నాడని పౌలు రాజు పోలీసులకు ఇచ్చిన స్టేట్మెంట్లో ఫిర్యాదు చేశాడు. తన భార్య చేసిన ఫిర్యాదు ఆధారంగా వైసీపీ నాయకుడు అంబటి మురళి రాజకీయపరంగా మాట్లాడిన మాటలను అతని అనుచరుడు అంబటి కృష్ణ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తన పరువును బజారుకు ఈడ్చాడని ఇది తనను మానసికంగా కుంగ తీసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ చీమల మందు తిన్నట్లు పోలీసులకు తెలిపారు. కేవలం కుటుంబ గొడవలను రాజకీయాల కోసం వాడుకొని వ్యక్తిగతంగా తనను లక్ష్యంగా చేయడం వల్లన ఆత్మహత్యాయత్నానికి పాల్పడినటు పౌలు రాజు వాపోయాడు. అంతేకాకుండా ధనుంజయ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తులు కూడా తమ భార్యాభర్తల మధ్య గొడవలు సృష్టించి విభేదాలు వచ్చేలా వ్యవహరిస్తున్నారని తన చావుకు వీరిదే బాధ్యత అని పౌల్‌రాజు పోలీసులకు తెలిపాడు. పౌల్ రాజు ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2),భవనం సంఖ్య 02,బెరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన ఋణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని ఋణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని ఋణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTION DATE 21.08.2025,AUCTION PLACE:SHRIRAM FINANCE LTD,D. NO. 9-9-47, 2ND FLOOR, BANK STREET, ARUNDEL PET, UP STAIRS OF UNION BANK OF INDIA, NARASARAO PET, AP - 522601, PALNADU DISTRICT.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
VNKN3PJ2502100002	BANDELA PRAKASH RAO	MCRL1PJ2502070002	KHASIRUN SHAIK
GRJLAPJ2502100018	LACHAMALLA VENUGOPALA RAO	MCRL1PJ2502080002	KETAVATH MANIKANTA NAIK
GRJLAPJ2502110005	VEERA NARAYANA JAKKA	MCRL1PJ2502080008	DURGARAO PAGIDIPALLI
GRJLAPJ2502190002	YESOBU DOKKA	MCRL1PJ2502100001	NEELIMA CHALLA
GRJLAPJ2502190015	DIVYA YAKASIRI	MCRL1PJ2502150002	DASARI VENKATA NARAYANA
GRJLAPJ2502190008	SAGAR YAKASIRI	MCRL1PJ2502180002	ALETI NASARAMMA
GRJLAPJ2502190001	SAGAR YAKASIRI	MCRL1PJ2502190010	LINGAMPALLI NAGESWARA RAO
GRJLAPJ2502200007	NAGARAJU PAPABHATHINA	MCRL1PJ2502190007	SAGAR KUKKAMUDI
GRJLAPJ2411210012	ALLABAKSHU SHAIK	MCRL1PJ2502270001	KADIYAM MOHAN RAO
GRJLAPJ2502210004	NAGAMALLESWARI VINUKONDA	MCRL1PJ2411300003	PAPAIAH MEDABOINA
		MCRL1PJ2503010024	KALLURI ARUN KUMAR
GRJLAPJ2502210009	RAJYA LAKSHMI VINUKONDA	MCRL1PJ2503010032	NEELIMA CHALLA
GRJLAPJ2502210008	DANAIAH CHINTAKAYALA	PIDUUPJ2502240001	VEMULA SRIRAMAMURTHY
GRJLAPJ2502220012	MANI RATHNAM NUTHANAPATI	STNLIPJ2502110001	RAJESH RAYAPATI

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆస్తుల కొనుగోలుదారుడు శ్రీ జి.వెంకటేశ్వర్లు ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 13.08.2025 అధీకృత అధికారి,
స్థలం: గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. మహిళలకు అవకాశం కలదు. సంప్ర॥ సెల్ నెంబరు : 8309367895. AJG-248612

→ విశ్రాంత ఉద్యోగులకు, గృహిణిలకు శుభవార్త గుంటూరు నగరంలోని కొటక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు 10th పాస్, 30సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 9490127118 AJG-239638

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999 AJB-209468

స్థలం అమ్మకము

→ నేషనల్ హైవే ప్రక్కన కాజ నందు CRDA అప్రూవల్‌తో 200 గజాలు స్థలం ప్లాట్ నెంబర్ 81 అమ్మకానికి కలదు. ఫోన్ : 9491507198 AJG-248604

జ్యోతిష్యాలయం

→ శ్రీలక్ష్మీప్రభ జ్యోతిష్యాలయం వాస్తు, జాతకం, జ్యోతిష్యం, విద్యా, వివాహం, విదేశీ ఉద్యోగం, ఆర్థిక, మానసిక, వ్యాపారం, కోర్టు, ఇంటి సమస్యలకు రెమిడీస్, గోర్ల సత్యనారాయణ సిద్ధాంతి, సెల్ : 98491 68310 AJG-248603

FLAT FOR SALE

→ గుంటూరులో గేటెడ్ కమ్యూనిటీలో 2 & 3 BHK ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్, కబోర్డ్స్, సీలింగ్ లైట్స్, ఫ్యాన్స్, బ్యాంక్వెట్ హాల్, యోగా హాల్, సూపర్ మార్కెట్, జిమ్ వంటి సౌకర్యాలతో అమ్మకం. సంప్ర:77949 91455. AJB-306

పోయినవి

→ సెమిస్టర్ మార్క్స్ మెమోలు పోయినవి. నేను 10/08/2025న లాడ్జి సెంటర్ నుండి ఇంటికి ప్రయాణిస్తున్నప్పుడు, నా Spicer Adventist University, Pune, Maharashtra, సెమిస్టర్ మార్క్స్ మెమోలు (ID : 18321038) పోయాయి.ఎవరైనా కనుగొంటే, దయచేసి క్రింది చిరునామా లేదా ఫోన్ నంబర్‌కు సంప్రదించగలరు. 7-6-59, బొంగరాలబీడు, 5వలైను, గుంటూరు. ఫోన్ : 9100317857 SJA-199

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



శ్రీ సరస్వతి ఎ/సి - గుంటూరు (ప్రారంభ చిత్రం)

పల్లవి డీలక్స్ ఎ/సి - గుంటూరు	విజయ డీలక్స్ - మంగళగిరి
బాలివుడ్ ఎ/సి - గుంటూరు	శ్రీనివాస ఎ/సి - మాచర్ల
శివ డీలక్స్ ఎ/సి - గుంటూరు	సాయికృష్ణా ఎ/సి - సత్తెనపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - గుంటూరు	కీర్తి కాంప్లెక్స్ ఎ/సి - వినుకొండ
సినీప్రైమ్ ఎ/సి - గుంటూరు	అరుణ థియేటర్ ఎ/సి - వినుకొండ
JLE ఎ/సి - గుంటూరు	బసవేశ్వర ఎ/సి - రేపల్లె
మైత్రి కాంప్లెక్స్ - గుంటూరు	శ్రీవెంకటేశ్వర ఎ/సి - టంగుటూరు
గోపి థియేటర్ - ఒంగోలు	భాస్కర్ ఎ/సి - చిలకలూరిపేట
శ్రీలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - తెనాలి	వెంకటేశ్వర ఎ/సి - చిలకలూరిపేట
ఆషా థియేటర్ - తెనాలి	సుబ్బరాయ ఎ/సి - పొన్నూరు
పెమ్మసాని ఎ/సి - తెనాలి	శ్రీనివాస ఎ/సి - బాపట్ల
శారదాంబ ఎ/సి - నరసరావుపేట	కళామందిర్ ఎ/సి - అద్దంకి
రవి కళామందిర్ - నరసరావుపేట	గంగామహల్ ఎ/సి - పిడుగురాళ్ళ
మోహన్ థియేటర్ ఎ/సి - చీరాల	దీపా మల్టిప్లెక్స్ ఎ/సి - నరసరావుపేట
శ్రీవెంకటేశ్వర ఎ/సి - మంగళగిరి	

గుంటూరు జిల్లా: శ్రీ వెంగమాంబ సినిమాస్
సెల్: 9097519999

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034.

భౌతికంగా స్వాధీనత ప్రకటన రూలు 8(3) (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" యన్‌సియల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత ది.30-11-2022 నాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా ది.30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ అగ్రిమెంట్ నెం. GUNBRTF1809190018 ప్రకారం ఋణగ్రహీతలు : 1) శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లి వెంకటనరసయ్య, హెచ్.నెం.11-198, అయ్యప్ప నగర్, నరసరావుపేట శివారు, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601, 2) వేములపల్లి వెంకటనరసయ్య, తండ్రి : గోపాలరావు, హెచ్.నెం.11-198, అయ్యప్ప నగర్, నరసరావుపేట శివారు, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601, 3) వేములపల్లి రమేష్‌బాబు, తండ్రి : కోదండ రామయ్య, డి.నెం.4-19-94, వికాస్ నగర్, 7వ లైను, గుంటూరు-522006, 4) నాగోతు సవిత, తండ్రి : వేములపల్లి వెంకటనరసయ్య, డి.నెం.5-1-16, పాత పల్నాడు రోడ్, నరసరావుపేట (పోస్టు), గుంటూరు జిల్లా-522601, 5) నాగోతు ప్రకాష్‌రావు, తండ్రి : అనంతయ్య, మదర్ థెరిస్సా హాస్పిటల్ (డాక్టర్), గడియారస్తంభం దగ్గర, చిన్న కూరపాలెం పోస్టు, నరసరావుపేట (మండలం), గుంటూరు జిల్లా మీ అందరూ చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.1,21,02,482/- (అక్షరాల ఒక్క కోటి ఇరవైఒక్క లక్షల రెండు వేల నాలుగు వందల ఎనభైరెండు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి జమకాదు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.30-07-2022న డిమాండు నోటీసు జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున ఈ దిగువ సంతకందారు మా కార్యనిర్వాహకుడి సహాయంతో సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారం దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.06-08-2025 న భౌతికంగా స్వాధీనత తీసుకున్నారు. ఎందుకనగా, దిగువ తెలిపిన తనఖా ఆస్తి ఖాళీ భూమి, కాబట్టి అధీకృత అధికారి ఈ రోజు అనగా తేది.06-08-2025 న నేరుగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.1,21,02,482/- (అక్షరాల ఒక్క కోటి ఇరవైఒక్క లక్షల రెండు వేల నాలుగు వందల ఎనభైరెండు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకాదు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.61 కి చెందిన 276 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.112 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.62 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.61 లోని 276 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.62 కి చెందిన 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.111 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.63 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.61 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.62 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.63 కి చెందిన 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.110 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.64 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.62 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.63 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.4 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్డ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.64 కి చెందిన 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.109 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.65 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.63 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.64 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.5 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.65 కి చెందిన 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.108 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.66 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.64 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.65 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.6 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, [illegible]

ఐటమ్ నెం.7 : [illegible]

ఐటమ్ నెం.8 : [illegible]

ఐటమ్ నెం.9 : [illegible]

ఐటమ్ నెం.10 : [illegible] లో ప్లాట్ నెం.34 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.9716/2015 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.11 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 194 మరియు 193/2 నందు అప్రూవ్డ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.40 కి చెందిన 173 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం39 లోని స్థలము, పడమర : ఇతరుల యొక్క భూమి, ఉత్తరం: ప్లాట్ నెం41 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.40 లోని 173 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెంబర్లు 7882/2016 మరియు.7883/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.12 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 194 మరియు 193/2 నందు అప్రూవ్డ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.41 కి చెందిన 176 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం40 లోని స్థలము, పడమర : ఇతరుల యొక్క భూమి, ఉత్తరం: ప్లాట్ నెం42 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.41 లోని 176 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెంబర్లు 7882/2016 మరియు 7883/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.13 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 194 మరియు 193/2 నందు అప్రూవ్డ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.42 కి చెందిన 179 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం41 లోని స్థలము, పడమర : ఇతరుల యొక్క భూమి, ఉత్తరం: ప్లాట్ నెం43 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.42 లోని 179 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెంబర్లు 7882/2016 మరియు 7883/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.14 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 194 మరియు 193/2 నందు అప్రూవ్డ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.43 కి చెందిన 181 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం42 లోని స్థలము, పడమర : ఇతరుల యొక్క భూమి, ఉత్తరం: ప్లాట్ నెం44 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.43 లోని 181 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెంబర్లు 7882/2016 మరియు 7883/2016 ప్రకారం కలదు). పైన తెలిపిన 14 ఐటమ్‌ల మొత్తం విస్తీర్ణము 2776 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే.

తేది :06-08-2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర|| 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు

పెదకూరపాడు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నియోజక వర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టినట్టు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరుచేరి ఇబ్బందులు పడుతున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు స్థానిక నాయకులకు కూడా పలు సూచనలు చేసినట్టు వివరించారు. క్రోసూరు మండలంలోని దొడ్లేరు చెరువు పొంగటంతో సహాయక చర్యలు చేపట్టినట్టు వివరించారు. క్రోసూరు, అచ్చంపేట, అమరావతి మండలాల్లో వరదల ప్రభావం ఉన్న నేపథ్యంలో అక్కడి అధికారులు అప్రమత్తంగా ఉండి నష్టాన్ని తగ్గించేలా చూడాలని ఆదేశించారు.

సంక్షిప్తం...

● దాచేపలి: దాచేపల్లిలోని ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌ను తహసీల్దార్ శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. హాస్టల్‌లో సీసీ కెమేరాలు పనితీరు, భోజనం నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. హాస్టల్‌లో సీఐ, ఎస్ఐ, వీఆర్‌వోల ఫోన్ నెంబర్లు గోడలపై రాయించారు.

● మాచవరం: మండలంలోని కొత్తపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేపట్టారు. సర్పంచ్ గుదె రామారావు, ఇన్‌చార్జ్ సర్పంచ్ యామని రామారావులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

● పిడుగురాళ్ల: మద్యానికి బానిస కాకుండా మరొకరిలో చైతన్యం నింపేలా విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని సీఐ వెంకట్రావు తెలిపారు. మద్యం రహిత భారత్‌లో భాగంగా బుధవారం పిడుగురాళ్లలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్‌టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శివనాగరాజు, మోహన్, ట్రైనీ ఎస్ఐ కె.పవన్‌కుమార్, హెచ్ఎం కొత్త మల్లికార్జునరావు పాల్గొన్నారు.

● క్రోసూరు: మండలంలోని ఆవులవారిపాలెంలో బుధవారం విద్యుత్‌షాక్‌కు గురై గోపు నాగేశ్వరరావుకు చెందిన పాడి గేదె మృతి చెందింది. గ్రామంలోని విద్యుత్ ఎర్త్ వైరు తగలటంతో గేదె మరణించింది.

● నకరికల్లు: జిల్లాలో డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు హెచ్చరించారు. బుధవారం ఆయన నకరికల్లులోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏవో కే దేవదాసు, ఎరువుల దుకాణ యజమానులు ఉన్నారు.

● పీఎం కిసాన్ పథకంలో ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులు పూర్తిచేయించుకోవాలని ఏవో దేవదాసు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈకేవైసీపీ పెండింగ్ ఉన్న రైతుల జాబితా రైతుసేవా కేంద్రాల్లో ఉందన్నారు.

● విజయపురిసౌత్: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, ఇందుకు విద్యుర్థులు కృషి చేయాలని మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ వద్దుబ్రో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సోమ్లా నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

● మాచర్లటౌన్: మాచర్లలో గురువారం నిర్వహించ తలపెట్టిన అన్నదాత సుఖీభవ ట్రాక్టర్స్ ర్యాలీ భారీవర్షాల కారణంగా వాయిదా పడింది. ర్యాలీ వివరాలను త్వరలో వెల్లడిస్తామని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు బుధవారం తెలిపాయి.

● రెంటచింతల: యువత మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం అవుతుందని డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పాఠశాల విద్యార్థులకు డీఎస్పీ నేతృత్వంలో అవగాహన కల్పించారు. సెయింట్ ఆన్స్ పాఠశాల బాలబాలికలతో బుధవారం రెంటచింతల పుర వీధుల్లో డీఎస్పీ బి.జగదీష్ ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో .కారంపూడి సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగార్జున, హెచ్ఎం జ్యోతికస్వర్, టీచర్లు పాల్గొన్నారు.

● దుర్గి: దుర్గిలోని కస్తూర్బా గాంధీ గిరిజన గురుకుల విద్యాలయం విద్యార్థినులచే బుధవారం ఎస్‌వో ఆశాజ్యోతి ఆధ్వర్యాన హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జాతీయ జెండాలను చేతబూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో వెలిదండి శ్రీనివాసరావు, గుమ్మడి నాసరయ్య, గోబూరి శ్రీనివాసరావు, గంజర్ల ఆదిలక్ష్మి, రాణి, దేవళ్ల లక్ష్మమ్మ, అంజమ్మ, గోగులదేవి పాల్గొన్నారు.

● విజయపురిసౌత్: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో పాటు శ్రీశైలం నుంచి సాగర్‌కు వచ్చే వరద పెరగడతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన నాగార్జునసాగర్ జలాశయానికి వస్తున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక లాంచీ స్టేషన్‌ను సందర్శించి పర్యాటక శాఖ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. లాంచీలలో లైఫ్ జాకెట్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో లాంచీ యూనిట్ మేనేజర్ వినయతుల్లా, నాగార్జున కొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్, ఏఎస్ఐ సోమ్లానాయక్, పులుసు పాల్గొన్నారు.

● దుర్గి: మూడోసారి సొసైటీ చైర్మన్‌గా కటకం రామారావు నియమితులయ్యారు. బుధవారం నియామకపత్రంను అందుకున్నారు. సభ్యులుగా దారా వెంకటరాఘవులు, కోరె కోటేశ్వరరావులు నియమితులయ్యారు. రామారావు గతంలో 2013-15, 2023-25లో దుర్గి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా కొనసాగారు. కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లాస్థాయి ఖోఖో, వాలీబాల్ జట్లకు ఒప్పిచర్ల విద్యార్థులు ఎంపిక

కారంపూడి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి ఖోఖో, వాలీబాల్ పోటీలకు తమ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు మండలంలోని ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్ హెచ్ఎం విలియం శౌరిబాబు తెలిపారు. ఖోఖో బాలుర జట్టుకు ఎం రాజేష్, వి మనోహర్, బాలికల జట్టుకు పి శివమణి, పి కళ్యాణి, ఎస్ గురవమ్మ, వాలిబాల్ బాలికల జట్టుకు గురుపౌర్ణమి తుది జట్టుకు ఎంపికకాగా ఎం అనూష స్టాండ్‌బైగా ఎంపికయ్యారన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్‌గా మల్లీశ్వరి మధు యాదవ్ బాధ్యతలు స్వీకరణ


వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మల్లీశ్వరి, మధు యాదవ్

మాచర్ల రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మాచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా రాజబోయిన మల్లీశ్వరి మధుయాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు, అధికారులు ఆమెను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. చైర్‌పర్సన్ మల్లీశ్వరి మధుయాదవ్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ పథకాలందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ - 2 ఎన్నిక వాయిదా

మాచర్లటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పురపాలక సంఘంలో వైస్ చైర్మన్-2 ఎన్నిక వాయిదా పడింది. బుధవారం జరగాల్సిన ఎన్నికను కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో ప్రిసైడింగ్ అధికారి మురళీకృష్ణ గురువారానికి వాయిదా వేశారు.

శ్రీరామమూర్తి కుటుంబానికి చెక్కు అందజేత

పిడుగురాళ్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): గురజాలకు చెందిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామమూర్తి కుటుంబసభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావుకు పిడుగురాళ్ల ఐఎంఏ శాఖ అధ్యక్షుడు భరత్‌కుమార్ రూ.18.50 లక్షల చెక్కును బుధవారం అందించారు. గత ఏడాది ఆగస్టు 2న శ్రీరామమూర్తి మృతిచెందగా ఐఎంఏ శాశ్వత సభ్యత్వం, ఐఎంఏ నేషనల్ సోషల్ సెక్యూరిటీ స్కీం సభ్యత్వం కింద డాక్టర్ శ్రీరామమూర్తి భార్య విజయలక్ష్మీ పేరున రూ.9.25 లక్షలు, కుమారుడు శ్రీనివాసరావు పేరున రూ.9.25లక్షల చెక్కులను అందించారు.

భారీ వర్షం

● నీట మునిగిన పంట పొలాలు
● పొంగిన వాగులు
● స్తంభించిన జనజీవనం


క్రోసూరు: దొడ్లేరులో ప్రవహిస్తున్న వరదనీరు


పెదకూరపాడు: నీటి కుంటలో కొట్టుకుపోయిన వారిని కాపాడిన ఎస్ఐ గిరిబాబు, పోలీసులు


అచ్చంపేట సినిమా హాల్ సెంటర్‌లో రోడ్డు పై ప్రవహిస్తున్న వర్షపు నీరు

పెదకూరపాడు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. మండలంలోని పొడపాడు, ముస్సాపురం, పాటిబండ్ల, బలుసుపాడు, పరస, కంభంపాడు, జలాలపురం గ్రామాల్లో మేళ్ళవాగు పక్కన ఉన్న పొలాల్లో వర్షపు నీరు నిండి పోవటంతో రైతులు ఆందోళన చెందారు. పెదకూరపాడు మండలం నుంచి పాటిబండ్ల వెళ్ళే పంచాయతీ రాజ్ రోడ్డులో చప్టా పక్కనే గండిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్పెషల్ ఆఫీసర్ సుభానీ, తహసీల్దార్ నీలి ధనలక్ష్మి, ఎంపీడీవో సోమయాజులు గండిని పరిశీలించి ప్రజలు వెళ్ళకుండా అప్రమత్తంచేశారు. పెదకూరపాడు నుంచి అమరావతి వెళ్ళే ఆర్ అండ్‌బీ రోడ్డులో నీరుకుంటపై వర్షపునీ రు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బందిపడ్డారు. అమరావతి మండలంలో సాగర్, సన్నీలు వాగులోకి కొట్టుకుపోవటంతో పోలీసులుకాపాడారు.

● క్రోసూరు: మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి వర్షం దంచి కొట్టింది. పలు గ్రామాలు జలదిగ్భంధంలో చిక్కుకుపోయా యి. మండలంలోని పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దొడ్లేరులోని పలు గృహాల్లో వరద నీరు చేరి ధాన్యం, ఇతర సామాగ్రి ప్రజలు నష్ట పో యారు. తహసీల్దార్ వేముల నాగరాజు, సీఐ సురేష్, ఎస్ఐ రవిబాబు దొడ్లేరు గ్రామ చెరువు కట్టకు గండికొట్టించి నీటిని వేరే వైపు మళ్ళించారు. మండలంలోని వాగులు రోడ్డు ప్రవహిస్తూ రాకపోకలు స్తంభించిపోయాయి.

వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీవో

అమరావతి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మంగళవారం అర్ధరాత్రి కురిపించిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన వరద ప్రభావంతో మండలంలోని వాగులన్నీ ఉగ్రరూపం దాల్చాయి. వేల ఎకరాల పత్తిపంటను నీటముంచింది. నరుకుళ్లపాడు వాగు, ఎండ్రాయి వాగుల వెంబడి నీటి ప్రవాహం సముద్రాన్ని తలపిస్తూ పెదమద్దూరు వైపు ప్రవహించి గ్రామాన్ని చుట్టుముట్టింది. దీంతో అమరావతి, వైకుంఠపురం, పెదమద్దూరు, చావపాడు, ఎండ్రాయి, ఉంగుటూరు, ఎనికపాడు, నరుకుళ్లపాడు గ్రామాల పరిధిలో వేలాది ఎకరాలలో పంట నీటమునిగింది. మునగోడు వద్ద ఎద్దు వాగు పొంగడంతో పంట నీటమునిగింది. అమరావతి నుండి గుంటూరు, సత్తెనపల్లి, క్రోసూరు, విజయవాడ వెళ్లే మార్గాలలో వరదనీరు చప్టాలపై ప్రవహించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్డీఓ రమణాకాంత్ రెడ్డి సత్తెనపల్లి నుండి అమరావతి వరకు పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్ అధికారులను, నాయకులను అప్రమత్తం చేశారు. తహసీల్దార్ డానియేలు, సిఐ అచ్చియ్య, సర్వేయర్ భాగ్యలక్ష్మి, ఎస్ఐ అమీర్, రాజశేఖర్‌లు వాగుల వద్ద పర్యవేక్షించారు.

● అచ్చంపేట: మండలంలో కురిసిన భారీ వర్షానికి మండలం అంతా వర్షపు నీటితో నిండిపోయింది. పలు కాలనీలు నీట మునిగాయి. వాగులు పొంగి ప్రవహించటంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. అచ్చంపేటలోని వాగు ఒడ్డు చప్టాపై వర్షపునీరు ప్రవహించటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చింతపల్లి వద్ద వర్షపు నీరు రోడ్డు పైకి రావటంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. వాగులు పొంగిప్రవహిస్తున్నాయి

● బెల్లంకొండ: మండలంలో భారీవర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాగిరెడ్డిపాలెంలో నాగమ్మ చెరువుకు గండి పడటంతో పంట పొలాలు నీట మునిగాయి. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ గండి పడ్డ నాగమ్మ చెరువును, పంటలను పరిశీలించారు. మన్నెసుల్తాన్ గ్రామానికి నాలుగు వైపులా వరదనీరు రావటంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు.బెల్లంకొండలో రహదారులు నీట మునిగిపోయాయి.


పెదకూరపాడు: కంభంపాడు వాగు వద్ద అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● కంభంపాడు లోలెవల్ చప్టా వద్ద పరిశీలించిన కలెక్టర్ అరుణ్ బాబు

పెదకూరపాడు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ పీ అరుణ బాబు అన్నారు. మండలంలోని కంభంపాడు లోలెవల్ చప్టాలపై ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపు నీరును ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంభంపాడు గ్రామ చుట్టుపక్కల వాగుల్లో వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచి పోయాయని తెలిపారు. ఆ గ్రామ ప్రజలకు అత్యవసర పరిస్థితులు ఏర్పడి ఏమైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తితో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చేలా వారిని అప్రమత్తం చేయాలని సూచించారు.

● క్రోసూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ అరుణ్‌బాబు బుధవారం క్రోసూరు మండలంలో పొంగి ప్రవహిస్తున్న పలు వాగులను పరిశీలించారు. దొడ్లేరు - హసానాబాద్ గ్రామాల మధ్య వాగును ఆయన అధికారులతో కలసి సందర్శించారు.

జన జీవనం అస్తవ్యస్తం

● సత్తెనపల్లిలో కూలిన ఇంటి శ్లాబు


రాజుపాలెం మండలం బలిజేపల్లి ఎద్దు వాగు పొంగి ప్రవహిస్తున్న దృశ్యం


సత్తెనపల్లి: రెడ్డిగూడెం వద్ద చప్టా పై ప్రవహిస్తున్న వర్షపు నీరు

సత్తెనపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సత్తెనపల్లి ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని 7వ వార్డుకు చెందిన నాగమల్లేశ్వరరావు ఇంటి పైకప్పు కూలింది. నాగమల్లేశ్వరరావు దంపతులు వర్షం కారణంగా పక్కింటికి వెళ్లి నిద్రించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. సత్తెనపల్లి-అచ్చంపేట రోడ్డులో చింతచెట్టు రోడ్డుకు అడ్డంగా పడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సత్తెనపల్లి పట్టణంలోని కోర్టు ఆవరణలో వర్షపునీరు చేరింది. నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి.

● రాజుపాలెం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని అనుపాలెం, రెడ్డిగూడెం, బలిజేపల్లి గ్రామాల సమీపంలో ఉన్న వాగులు పొంగి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బలిజేపల్లి గ్రామానికి చుట్టూ వాగులు పొంగటంతో రాకపోకలు కొన్ని గంటలు పూర్తిగా నిలిచిపోయాయి. అనుపాలెం సమీపంలో లో-లెవల్ చప్టాపై వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. లో-లెవల్ చప్టాల వద్ద రాజుపాలెం ఎస్సై వేణుగోపాల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

● సత్తెనపల్లి రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి మండలంలో మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. గోగులపాడు-కందులవారిపాలెం, కట్టమూరు-రెంటపాళ్ళ, పెదమక్కెన-గర్నెపూడి వెళ్ళే లోలెవల్ చప్టాలపై వరదనీరు పొంగి ప్రవహించింది. ఆ మార్గంలో రాకపోకలు నిలిచి పోయాయి. గుడిపూడి సమీపంలోని లోలెవల్ చప్టాపై భారీగా వరద నీరు ప్రవహించింది. గ్రామాలలోని లో తట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

● నకరికల్లు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వర్షాలతోనకరికల్లు, నరసింగపాడు, త్రిపురాపురం, గుండ్లపల్లి గ్రామాల్లోని వరి పొలాలు నీటిలో మునిగి పోయాయి.

వాగులు దాటడానికి ప్రయత్నం చేయొద్దు...

● ఆర్డీవో మురళీకృష్ణ


మాడుగుల ఎద్దుల వాగు వద్ద సీఐ భాస్కర్, ఎస్ఐ వినోద్‌కుమార్

రెంటచింతల,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) :విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఇళ్లలోంచి బయటకు రావొద్దని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ కోరారు. బుధవారం మండలంలోని పాలువాయిగ్రామ సమీపాన వున్న పిల్లివాగు పొంగి పొర్లుతున్న సమయంలో ఆర్డీవో బృందం వాగు వద్దకు చేరుకుంది.

గురజాలలో పొంగిన వాగులు, వంకలు

గురజాలటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గురజాల పట్టణ, మండల పరిధిలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మాడుగుల గ్రామం ముందు ఉన్న ఎద్దులవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా సీఐ భాస్కర్, ఎస్ఐ వినోద్‌లు తమ సిబ్బందితో వెళ్లి వాహనాల రాకపోకలు నిలిపివేశారు. మాడుగుల నుంచి గురజాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గురజాల నుంచి జంగమహేశ్వరపురం వెళ్లే ముందు రైల్వే ట్రాక్ వద్ద, చర్లగుడిపాడు గ్రామం ముందున్న నల్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంలోని లక్ష్మీటాకీస్ సెంటర్లో ప్రధాన రహదారిపై వర్షానికి భారీగా వర్షపు నీరు చేరింది. అలాగే ఎక్సైజ్ కార్యాలయంలో కూడా భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో అధికారులు నీళ్ల మోటారుతో వర్షపు నీరు బయటకు తోడారు.

మాచర్లలో భారీ వర్షం

మాచర్లటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో బుధవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. పలు వార్డులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరద నీటి ప్రవాహానికి చంద్రవంక పొంగిపొర్లింది. పట్టణం నుంచి జమ్మలమడక వెళ్లే రహదారిలో చప్టాపై నుంచి వరద నీరు పొంగి పొర్లడంతో తహసీల్దార్ కిరణ్‌కుమార్ తన సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. వరదనీరు సక్రమంగా ప్రవహించేందుకు అడ్డుగా ఉన్న పిచ్చిమొక్కలను జేసీబీతో తొలగించారు. ఆ మార్గం గుండా రాకపోకలను నిలిపివేశారు. తహసీల్దార్ వెంట మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు, సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ శాఖ ఎమర్జెన్సీ కాల్ సెంటర్

గురువారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు అతి భారీ వర్షాలు కురువనున్నందున మాచర్ల పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎమర్జెన్సీ కాల్ సెంటర్ 24 గంటలు ఏర్పాటుచేసినట్లు ఆ శాఖ ఈఈ నూతలపాటి సింగరయ్య తెలిపారు. డివిజన్ పరిదిలో విద్యుత్ స్తంభాలు విరిగినా, వైర్లు తెగిపోయినా, ఏదైనా విద్యుత్ సంబంధిత ఎమర్జెన్సీ సర్వీసు కోసం సెల్: 94408 17531ను సంప్రదించాలన్నారు.

ఉధృతంగా లింగంగుట్ల వాగు

కారంపూడి: మండలంలో భారీ వర్షం కురుస్తుండడంతో కారంపూడిలోని లింగంగుట్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బుధవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ వాగు ఉధృతిని పరిశీలించి ప్రజలు వాగు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

ముంచెత్తిన వాన..

● స్తంభించిన రాకపోకలు


పిడుగురాళ్లలో బుగ్గవాగులు కాలనీకి వెళ్లే చప్టాపై ప్రవహిస్తున్న వరదనీరు


దాచేపల్లి: తంగెడ గ్రామం వద్ద పొంగి పొర్లుతున్న రాళ్ళ వాగు

పిడుగురాళ్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పల్నాడు ప్రాంతంలో గత రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి ఎక్కడికక్కడ వరదనీరు పొంగిపొర్లింది. దీంతో మాచర్ల-నరసరావుపేట రహదారిలో గుత్తికొండ, జూలకల్లు గ్రామాలలో వరదనీరు ప్రవహించింది. జూలకల్లు సమీపంలో తాత్కాలికంగా వేసిన అప్రోచ్ రోడ్డుపై గండిపడింది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న పిడుగురాళ్ల తహసీల్దార్ మధుబాబు, సిఐ వెంకట్రావు, ఎస్ఐలు మోహన్, శివనాగరాజు, రెవెన్యూ సిబ్బంది ఆయా ప్రాంతాలలో రహదారిపై వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రాకపోకలను నియంత్రించారు. కోనంకి గ్రామానికి వెళ్లే చప్టాపై 3 అడుగుల మేర వర్షపునీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

● దాచేపల్లి: వర్షానికి దాచేపల్లి మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పంట పొలాల్లో వర్షపునీరు ప్రవహించి మొక్కలు నీట మునిగాయి. దాచేపల్లి మండలంలో నల్లవాగు, నాగులేరు, రాళ్ళ వాగు, కంజుల వాగులు లోలెవల్ చప్టాలపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తక్కెళ్ళపాడు, అలుగుమల్లిపాడు గ్రామాల మధ్య లోలెవల్ చప్టాపై నాగులేరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దాచేపల్లి నగర పంచాయతీలో పాఠశాలలను మునిసిపల్ కమిషనర్, తహసీల్దార్లు సందర్శించారు. పొంగుతున్న వాగుల వద్ద సీఐ భాస్కరరావు పోలీసు సిబ్బంది కాపలా ఉంచారు.

● మాచవరం: భారీ వర్షాలకు మాచవరం మండలంలోని పలు గ్రామాల్లోని వాగులు, వంకలు బ్రిడ్జిలపై ప్రవహించడంతో రవాణా స్తంభించింది. నాగేశ్వరపురం తండా సమీపంలోని పిల్లేరు వాగు చప్టాపై ఉధృతంగా నీరు ప్రవహించింది. మాచవరం, పిన్నెల్లి గ్రామాల మధ్య ఉన్న పొటేళ్ళ వాగు బ్రిడ్జిపై ప్రవహించింది. పలు గ్రామాల్లో పత్తి, మిర్చి పంటలు నీట మునిగాయి. గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావులు నాగేశ్వరపురం తండా గ్రామ సమీపంలోని పిల్లేరు వాగు ఉధృతిని పరిశీలించారు.


వర్షాలపై అధికారులు అప్రమత్తంగా వుండాలి: ఎమ్మెల్యే

పిడుగురాళ్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కురుస్తున్న అతిభారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా వుండాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం పోలీసు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, వ్యవసాయశాఖ అధికారులతో ఫోన్‌లో సమీక్షించారు. రహదారులు దెబ్బతినటం, పంటల మునక, ఇళ్లల్లోకి నీరు చేరడం, మరికొన్నిచోట్ల ఇళ్లు కూలిపోతుంటాయన్నారు. అవసరమైతే తక్షణసాయం అందించాలన్నారు. విద్యుత్‌సరఫరా అంతరాయం లేకుండాచూడాలన్నారు.

● గురజాల రెవెన్యూ డివిజన్ పరిధిలో వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందు బాటులో వుండాలని మాచర్ల విద్యుత్‌శాఖ డీఈ సింగయ్య తెలిపారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా మాచర్లలో విద్యుత్‌శాఖ కంట్రోల్ రూమ్‌కు 9440817531 ఫోన్ చేయాలని సూచించారు.

● పిడుగురాళ్ల: గత అర్ధరాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మాచర్ల-గుంటూరు రహదారిలో అనుపాలెం వద్ద చప్టాపై పిల్లేరు వాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతో ఆ మార్గంలో బస్సులు, భారీ వాహనాలు, ద్విచక్రవాహనాలను పోలీసులు అనుమతించలేదు.

● గురజాల రెవెన్యూ డివిజన్‌లో కురుస్తున్న వర్షాలపై డివిజనల్ కార్యాలయంతో పాటు అన్ని మండల రెవెన్యూ కేంద్రాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో వీ మురళీకృష్ణ తెలిపారు. ఆయా మండలాల రెవెన్యూ అధికారులతో మాట్లాడి లోలెవల్ చప్టాలు, వాగులు, బ్రిడ్జిల వద్ద కాపలా పెట్టామని, తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.


మాచవరం: పిల్లేరు వాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ తదితరులు

ఘనంగా ఎమ్మెల్యే కన్నా జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు బుధవారం పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైభవంగా నిర్వహించారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ ప్రజావేదికలో, వెంకటేశ్వర గ్రాండ్ కల్యాణ మండపంలో పార్టీ నాయకులు, అభిమానుల మధ్య కేక్‌లను ఎమ్మెల్యే కన్నా కట్ చేశారు. కాకతీయ కళ్యాణ మండపంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, కాటూరి ఆస్పత్రి కోటా సైదయ్య నేత్రాలయం ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును కన్నా ప్రారంభించారు. టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోర్టు వద్ద అన్నదానంలో కన్నా పాల్గొన్నారు. కన్నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగోతు శౌరయ్య, ఎలినేడి రామస్వామి, కనుమూరి బాజీచౌదరి, చౌట శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, మస్తాన్‌వలి, సయ్యద్ పెద కరిముల్లా, నూర్ బాషాజానీబాబు, అంచుల నరసింహారావు, బత్తుల నాగేశ్వరరావు, అంకాళ్ళ ప్రభుదాసు, బలిజేపల్లి సురేష్ కుమార్, బండారు నాగరాజు, నాగం కార్తీక్, తోట అంబిక, వలి, పోతుగంటి నరసింహారావు, బోడెంపూడి రాజేశ్వరి, కోమటినేని శోభారాణి, మారెళ్ళ మల్లేశ్వరరావు, మక్కపాటి రామచంద్రరరావు, జానీ ఖాజావలి, గౌస్, వెంకటరామిరెడ్డి, కొరారు సంధ్య తదితర నియోజకవర్గ కూటమినేతలు పాల్గొన్నారు. తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు కొరారు శ్రావణి, కొరారు సంధ్య పరివర్తన పాఠశాలలో బియ్యం బస్తాను అందించారు. ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, తహసీల్దార్లు, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపారు.


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ఎమ్మెల్యే కన్నాకు జన్మదిన శుభాకాంక్షలు

సత్తెనపల్లి రూరల్: ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలనుండి టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. వారిలో టీడీపీ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, కొనికినేని సత్యన్నారాయణ, పాటిబండ్ల పూర్ణచంద్రరావు, ఈదర రామారావు, పోపూరి శేషగిరికుమారి, పుట్టా చలమయ్య, పుట్టా శివపార్వతి, లగడపాటి గజానన, గద్దె అప్పారావు, యర్రగుంట్ల వెంకటేశ్వరరావు, కొర్నె శ్రీనివాసరావు, సు వ్వల రాంబాబు, బండారుపల్లి నరసింహారావు, మండడి ఉదయశ్రీకాంత్, మదమంచి రాంబాబు, మదమంచి జాన కీరాం, కొబ్బరి సుబ్బారావు, ఆరాధ్యుల శ్రీనివాసరావు, బద్దుల కేదార్‌నాథ్ బండారుపల్లి మణికంఠ, అన్నం శ్రీనివసరావు, గంగూరు అమరేశ్వరరావు, గంగూరు శివరామకృష్ణ, చుండు జగన్నాథరావు, అంబిక, దావూరి నాగేశ్వరరావు, నిమ్మగడ్డ రాము తదితరులు ఉన్నారు.

● ముప్పాళ్ళ: ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు సత్తెనపల్లిలోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రా మాలనుండి పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, గోగినేని కోటేశ్వరరావు, రావిపాటి మదుబాబు ఉన్నారు.

● సత్తెనపల్లి: ఎమ్మెల్యే కన్నా జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో జాన్సన్, రవి, జి.శ్రీనివాస్, పి.సాంబశివరావు పాల్గొన్నారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం. అప్పారావు, జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, తోట అంబిక, దివ్వెల శ్రీనివాసరివు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


కన్నాను శాలువాతో సన్మానిస్తున్న టీడీపీ రాష్ట్ర నేతలు నాగోతు శౌరయ్య, కనుమూరి బాజీ చౌదరి తదితరులు


రాజుపాలెం: జనసేన కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు తోట నరసయ్య

వర్ష బీభత్సం



రొంపిచర్ల: మునమాక వద్ద చప్టాను తాకుతూ ప్రవహిస్తున్న వర్షపు నీరు

- జిల్లావ్యాప్తంగా ముంచెత్తిన వాన
- కుంభవృష్టితో జన జీవనం అస్తవ్యస్తం
- ఉప్పొంగిన వాగులు.. స్తంభించిన రాకపోకలు
- లోతట్టు ప్రాంతాలు సహా పలు గ్రామాలు జలదిగ్బంధం



పెదకూరపాడు: కంభంపాడు వాగు వద్ద అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు



పెదకూరపాడు వద్ద కోతకు గురైన రహదారి



పిడుగురాళ్ళ: కోనంకి వెళ్లే చప్టాపై వరద ఉధృతిని పరిశీలించి పోలీసు, రెవెన్యూ అధికారులను కాపలాగా వుంచిన తహసీల్దార్ మధుబాబు

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్) గంట... రెండు గంటలు కాదు. ఏకంగా ఐదారు గంటలకు పైగా జిల్లా అంతటా వర్షం కుంభవృష్టిగా కురిసింది. ఎడతెరపి లేకుండా మంగళవారం రాత్రి 10 గంటలకు మొదలుకొని బుధవారం వేకువజాము వరకు వర్షం కురవడంతో దాని ప్రభావం జిల్లాపై తీవ్రంగానే చూపించింది. ఒక్క రాత్రిలోనే నెల అంతటా కలుపుకుని కురిసే వర్షం పడటంతో వరద పోటె త్తింది. ఎటు వీలుంటే అటు ఉధృతంగా ప్రవహించి లోతట్టు, నివాస ప్రాంతాలను నీట ముంచేసింది. అమరావతిలో రికార్డు స్థాయిలో 165.5 మీమీ వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, గ్రామాలలకు సంబంధాలను తెంచేసింది. లోలెవల్ చప్టాల వద్ద వరద రోడ్డు పైకి చేరి ప్రవహించడంతో ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మంగళ వారం, బుధవారం కురిసిన వర్షం జిల్లాపై తీవ్ర ప్రభావాన్నే చూపించింది. పట్టణ ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపింది. పలు ప్రధాన మార్గాల్లోని రోడ్లపై నడుం లోతు పైగా వర్షం నీరు చేరి గంటల తరబడి నిలబడి పోయింది. దీంతో వాహనాల రాకపోలకు ఆటంకం కలిగింది. గుంటూరు, నరసరావుపేట, బాపట్లతో పాటు పలు పట్టణా ల్లోని ప్రభుత్వ కార్యాలయాలు కూడా జలదిగ్బంధంలో చిక్కు కున్నాయి. బుధవారం ఉదయం కార్యాలయాలకు వచ్చిన ఉద్యోగులు, సందర్శకులు లోనికి వెళ్లేందుకు కూడా వీలు లేక పోవడంతో ఇబ్బందులు పడ్డారు.

స్తంభించిన రాకపోకలు

గుంటూరు అమరావతి రోడ్డులో లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహించి రోడ్డు పైకి చేరడంతో ఆ మార్గంలో వాహనాలను నిలిపేశారు. పోలీసులు, పంచాయతీ అధికారులు ఇరువైపులా పహారా కాసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కారణంగా ఉదయం హైకోర్టు, సచివాలయానికి ఉద్యోగులు విధులకు హాజరు కాలేకపోయారు. పెద్దపరిమి వద్ద కొట్టేళ్ల వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాజధానికి రాకపోకలు నిలిచాయి. జాతీయ రహదారిపై కాజా టోల్‌ప్లాజా వద్ద వరదనీరు మూడు అడుగుల ఎత్తులో ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. పెదకాకానిలోని నంబూ రులో తాగునీటి చెరువు కట్ట తెగిపోవ డంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచి పోయాయి. పాలడుగు వద్ద వాగు కూడా రహదారిపై ప్రవహిస్తున్నది. ప్రకాశం బ్యారేజీకి అంతకంతకూ పెరుగుతున్న వరద లంక గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కరకట్టలు బల హీనంగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలను మరింత కలవ రపాటుకు గురిచేస్తోంది.

తప్పిన ప్రమాదాలు..

● మేడికొండూరు మండలంలో ని విశదల వద్ద కొండవాగు ఉధృతి కి ఎన్‌ఆర్‌ఐ కళాశాల వద్ద పార్కిం గ్ చేసి ఉన్న కారు కొట్టుకుపోయిం ది. అందులో ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

రైళ్లకు కాషన్ ఆర్డర్

భారీవర్షాలతో రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. గుంటూరు-తెనాలి మార్గంలో 14వ నంబరు వంతెన వద్ద వరదనీరు ప్రమాద కర స్థాయిలో ప్రవహిస్తుండటంతో రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్లకు తగ్గించారు. అలానే పిడుగురాళ్ల - బెల్లంకొండ మధ్య 59వ నంబరు వంతెన వద్ద వరద ఉధృతంగా ఉండటంతో రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్లకు తగ్గించారు.



బుధవారం తెల్లవారుజామున కాజ టోల్‌గేటు వద్ద హైవేపై వరద నీటి ఉధృతి



రాజుపాలెం: అనుపాలెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



గుంటూరులో నీట మునిగిన వెన్‌లాక్ మార్కెట్



జలకళతో ఎత్తిపోతల జలపాతం

కృష్ణానదిలో పెరిగిన వరద

- ప్రాజెక్టుల నుంచి దిగువనకు నీటి విడుదల

విజయపురిసౌత్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో కృష్ణమ్మ ఉరకలెత్తి ప్రవహిస్తోంది. ఎగువ ప్రాజెక్టుల నుంచి పోటెత్తుతోన్న వరదతో శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 2,28,141 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో బుధవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. జలాశయ నీటి మట్టం 588.90 అడుగులు ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28,754, కుడి కాల్వ ద్వారా 4050, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, 4 క్రస్ట్ గేట్లను 10 అడుగులు, 22 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,34,850 క్యూసెక్కులు, మొత్తం ఔట్ ఫ్లోగా 2,69,445 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఎత్తిపోతలకు జలకళ

విజయపురిసౌత్: భారీ వర్షాలతో మాచర్ల మండలంలోని పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలకళను సంతరించుకుంది. వాగులు, అటవీ మార్గాల ద్వారా వరదనీరు ఎత్తిపోతల జలపాతానికి చేరుకుంది. దీంతో 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు దుముకుతూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. జలపాతం అందాలను చూసేందుకు పర్యాటకులు ఎత్తిపోతలకు చేరుకుంటున్నారు.

పులిచింతలకు 2,75,166 క్యూసెక్కులు

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 10 క్రస్ట్‌గేట్లను 3.5 మీటర్లు, 6 గేట్లను 3.0 మీటర్లమేర ఎత్తి పులిచింతలకు 275166 నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. సాగర్ నుంచి 236874 క్యూసెక్కుల నీరొస్తుందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 74.80 మీటర్ల మేర నీరుంది. విద్యుదుత్పత్తిని నిలిపి వేశామన్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

తాడేపల్లి టౌన్: ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది పర వళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి బుధవారం సాయంత్రం 6 గంటలకు 3 లక్షల 63 వేల 438 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదైంది. కాగా రాత్రి 7 గంటలకు 3 లక్షల 97 వేల క్యూసెక్కుల వరద నీరు బ్యారేజిని తాకడంతో అధికా రులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రిజర్వాయ ర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా మొత్తం 70 గేట్లను ఎత్తి దిగువకు 3 లక్షల 97 వేల 250 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్‌శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజికి వరద ఉధృతి పెరుగు తుండడంతో దిగువ ప్రాంతాల వారు, లంక భూముల రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికా రులు సూచించారు.



తాడేపల్లి: సీతానగరం ఘాట్‌ల వద్ద కృష్ణానది వరద ఉధృతి

మంగళగిరిలో బ్రాహ్మణి పర్యటన

- చేనేతల సాధకబాదకాలపై ఆరా
- ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు



మంగళగిరిలోని చేనేత దుకాణంలో వస్త్రాలను కొనుగోలు చేస్తున్న బ్రాహ్మణి

మంగళగిరి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి బుధవారం మంగళగిరిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె స్వయంగా పరిశీలించి సంతృ ప్తిని వ్యక్తం చేశారు. నగరంలో ఓ ప్రైవేటు చేనేత వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ మంగళగిరి చేనేత వస్త్రాలు ఇంకా పెద్దఎత్తున మార్కెటింగ్ కావాలని, దేశవిదేశాలలో మంగ ళగిరి చేనేత బ్రాండ్ మారుమోగిపోవాలని ఆకాంక్షించారు. మంగళగిరి చేనేతకు ఓ సము న్నతమైన గౌరవాన్ని తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చిత్తశుద్ధితో గట్టిగా పోరాడుతున్నారని చెప్పారు. అలాగే లోకేశ్ ఆధ్వర్యంలో మంగళగిరి రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయన్నారు. నగ రమంతటా యుజీడీ, గోల్డ్‌హబ్, 46 పార్కులు, శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయం అభివృద్ధి వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లోకేశ్ చాల వేగంగా పట్టాలెక్కిస్తున్నారన్నారు. ఇవన్నీ రాగల కొద్ది సంవత్సరాలలోనే పూర్తయి...మంగళగిరి దేశ ప్రజలను ఆకట్టుకునే గొప్ప ఆదర్శ నియోజకవ ర్గంగా రూపుదాలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఓ చేనేత చీరెను బ్రాహ్మణి కొనుగోలు చేశారు.

అనంతరం కాజలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్-ఈడ బ్ల్యూయస్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని బ్రాహ్మణి సందర్శిం చారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి కాలనీలోని 0.35 ఎక రాల్లో రూ 1.06 కోట్ల వ్యయంతో ఎంటీఎంసి అభివృద్ధి చేసిన పార్కును బ్రాహ్మణి సందర్శించారు. పార్కు వినియోగాన్ని గురించి స్థానిక మహిళలతో కాసేపు ముచ్చటించారు. అనంతరం సరదాగా పార్కులో ఏర్పాటుచేసిన ఉయ్యాలపై ఊగారు.

శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం వద్ద దివీస్ లేబొరేటరీస్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్‌ప్లాంటును పరిశీలించారు. అనంతరం ఎగువ సన్నిధికి భక్తులు వెళ్లి వచ్చేందుకు లోకేశ్ ఏర్పాటుచేయించిన ఉచిత ఈవీ ఏసీ బస్సు లను పరిశీలించారు. సదరు బస్సులో ఎక్కి భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమాలలో దర్శి నియోజకవర్గ టీడీపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, టీడీపి పట్టణశాఖ అధ్యక్షుడు పడవల మహేష్, నాయకులు దామర్ల రాజు, షేక్ రియాజ్, రంగిశెట్టి నరేంద్ర (బాబీ), మంగళగిరి పీఎసీయస్ అధ్యక్షుడు గాదె పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్యం ఆరంభ దశలోనే బలమైన పునాది పడాలి

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి



సెమినార్‌లో మాట్లాడుతున్న అధికారులు, ప్రతినిధులు

గుంటూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): బాల్యం ఆరంభ దశ లోనే చిన్నారులకు బలమైన పునాది పడాలని స్త్రీ, శిసుసంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి చెప్పారు. గుంటూరు అమరావతి రోడ్డులోని సెమినార్ హాల్లో బుధవారం ఆమె అధ్యక్షతన పూర్వ ప్రాథమిక విద్య- పునాది అంశంపై సెమినార్ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవిప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక అవసరాలున్న బాలల కోసం కూడా ఈసీసీ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి నుంచి పూర్వ ప్రాథమిక విద్య బలోపేతంపై సల హాలు, సూచనలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన సలహాలు, సూచనలతో ఆచరణ యోగ్య మైన ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్య, గిరిజన సంక్షేమ, ఎస్సీ ఈఆర్టీ శాఖల ప్రతినిధులు, యూని సెఫ్, ప్రథమ్, ఐటీసీ, క్రిస్స్, పడాల చారిటబుల్ ట్రస్టు తదితర ఎన్జీవో సంతస్థలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆశలు వెల్లివిరిసేలా..

- ఆశా వర్కర్లపై కూటమి ప్రభుత్వం వరాల జల్లు
- పూర్తి వేతనంతో కూడిన ఆరునెలల ప్రశూతి సెలవులు
- 62 ఏళ్ళ వరకూ విధులు

సత్తెనపల్లి ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచడం సీజనల్ వ్యాధులు, ప్రాణాంతక వ్యాధులపై ప్రజలలో అవగాహన తదితర కీలకమైన వైద్య ఆరోగ్య సేవలను అందించే ఆశావర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఈ మేరకు జీఓ 94 ఉత్తర్వులను వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు మంగళవారం విడుదల చేశారు. ఈ ఉత్తర్వులతో జిల్లాలోని ఆశా వర్కర్లకు నేరుగా ప్రయోజనం లభిస్తుంది.

ఇవి వివరాలు..

ఇప్పటివరకు ఆశావర్కర్లకు లేని ప్రసూతి సెలవులను ఇకపై ఆరు నెలలు పూర్తి వేతనంతో ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వెసులుబాటు రెండు కాన్పుల వరకే పరిమితం చేశారు. 2010లో నియమితులైన ఆశా వర్కర్లకు ఈ సదుపాయాన్ని వినియోగించుకునే అవకాశం ఉండక పోవ చ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. తొలిసారిగా ఆశా వర్కర్లకు 62 సంవత్సరాలు గరిష్ట ఉద్యోగ కాలంగా ప్రకటించారు. ఎప్పటినుంచి అమలు చేయనున్నారో స్పష్టత రావాల్సిఉంది. ఆశావర్కర్లకు నెలకు రూ.10వేల గౌరవవేతనంగా చెల్లిస్తున్నారు. ఇందులో రూ.7200 రాష్ట్ర ప్రభుత్వం మిగతా రూ.2800 కేంద్ర ప్రభుత్వం ఎన్.హెచ్.ఎం స్కీంద్వారా ఆశావర్కర్ల బ్యాంకు ఖాతాలకు నెలనెలా వేర్వేరుగా జమచేస్తున్నారు. ఆశావర్కర్ ఉద్యోగ విర మణ తరువాత ఆర్ధిక భద్రత కోసం 1లక్షా 50వేల రూపాయలు గ్రాట్యూ టీని, నెలకు 5 వేల రూపాయల చొప్పున గరిష్టంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆశా వర్కర్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని రంగాల్లో రాణించేలా
విద్యార్థులను తీర్చిదిద్దాలి

- రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ

గుంటూరు(తూర్పు), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగ తుల సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల విద్యార్థులను అన్ని రంగాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఎక్స్ అఫి షియో కార్యదర్శి ఎస్ సత్యనారాయణ తెలిపారు. గుంటూరు కలెక్ట రేట్‌లో బుధవారం కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జి ల్లాల గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, బీసీ వెల్ఫేర్, వసతి గృహాల సంక్షేమ అధికారులతో జరిగిన ప్రేరణ సమావేశంలో ఆయన ప్రసం గించారు. సంక్షేమ వసతిగృహాలు రోల్ మోడల్‌గా ఉండేలా అధికారు లు విధులు నిర్వహించాలన్నారు. విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం పెం పొందించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. అధికారులు వసతిగృహాల సమీపంలోనే నివాసం ఉంటూ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా నిరంతరం పర్య వేక్షించాలన్నారు. వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించే లా ప్ర భుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహాత్మ జ్యోతీబాపూలే రాష్ట్ర వెను కబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి మాధవీలతా మాట్లాడుతూ విద్యతోపాటు వారికి ఆసక్తిఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖరరాజు మాట్లాడుతూ అత్యున్నత నాణ్యత ప్రమాణా లతో విద్యనందించాలన్న ఉద్దేశంతో అధికారులకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ వస తిగృహాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావే శంలో వ్యక్తిత్వవికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి మయూరి వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ సత్యనారాయణ, పాల్గొన్న జిల్లాల అధికారులు

ఆశలు కల్పిస్తున్న 'బ్యాక్టీరియో ఫేజ్' చికిత్సలు!

- సెప్టిక్ షాక్ రోగికి ఫేజ్ చికిత్స, కోలుకున్న వైనం
- ఏపీలో మొదటిసారిగా గుంటూరు ఫేజ్ చికిత్సలు



కోలుకున్న ప్రభావతితో వైద్యులు కళ్యాణ్ చక్రవర్తి, రామకృష్ణ

గుంటూరు మెడికల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వివిధ మొండి జబ్బులకు ఔషధ నిరోధకత వేగంగా విస్తరిస్తున్న నేటి తరుణంలో.. చీకటిలో చిరుదీపంలా బ్యాక్టీరియో ఫేజ్ చికిత్సలు కనిపి స్తున్నాయి. మొండి బ్యాక్టీరియాలను (సూపర్ బగ్స్) అంతం చేసేందుకు అదే బ్యాక్టీరియాలను ఉపయోగించమే ఫేజ్ థెరపీ. రాష్ట్రంలో తొలిసా రిగా గుంటూరులోని శ్రీహాస్పిటల్స్‌లో ఫేజ్ థెరపీ ఉపయోగించి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌తో సెప్టిక్ షాక్‌లో వచ్చిన రోగిని రక్షించారు. శ్రీహాస్పిట ల్స్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఇన్ ఫెక్షన్ వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్ కే కళ్యాణ్‌చక్రవర్తి ఈ కేసు వివరాలను తెలిపారు. బాపట్ల జిల్లా వెదుళ్లపల్లికి చెందిన ప్రభావతి(72) థైరాయి డ్ కేన్సర్‌కు గురయ్యారు. ఇది కుడి తొడ తుం టి ఎముకకు పాకడంతో..వైద్యులు హిప్ ఇం ప్లాంట్ వేశారు. ఇంప్లాంట్ వేసిన ప్రాంతంలో ఎముక, కండరాలు తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌కు గుర య్యాయి. యాంటీబయోటిక్ మందులు వాడినా ఫలితం కనిపించలేదు. ఆమె సెప్టిక్ షాక్‌లో వె ళ్లారు. దీంతో చివరి ప్రయత్నంగా ఈ ఏడాది జ నవరి 26న ఆమెను చికిత్స కోసం గుంటూరు లోని శ్రీ హాస్పిటల్స్‌కు తెచ్చారు.

వైద్య పరీక్షల్లో ఎసినిటో బ్యాక్టర్ బోమాని అనే సూపర్ బగ్ బారినపడటంతో ఆమె ఇన్‌ఫెక్షన్‌కు గురైనట్లు వైద్యులు గుర్తించారు. కుటుంబ సభ్యు ల ఆమోదంతో చివరి ప్రయత్నంగా... కారుణ్య చికిత్స కింద బ్యాక్టీరియో ఫేజ్ థెరపీ ప్రారంభిం చారు. తుంటి ఇన్‌ఫెక్షన్‌కు ఫేజ్ చికిత్స చేశారు. వారంలో మూడురోజుల చొప్పున రెండు పర్యా యాలు ఫేజ్ బ్యాక్టీరియోను ఇన్‌ఫెక్షన్‌లో పం పారు. అరగంట తర్వాత డ్రెయిన్ ద్వారా ఫేజ్‌ను బయటకు పంపారు. ఫేజ్ చికిత్స సూపర్‌బగ్‌ను అంతంచేసింది. కొద్దికాలంలోనే ఇన్‌ఫెక్షన్ పూర్తి గాతగ్గి గాయం నయమైందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. బెనారస్‌లోని డాక్టర్ గోపాల్ నాధ్ నుంచి బ్యాక్టీరియో ఫేజ్‌ను గుంటూరుకు తెప్పించి చికిత్సలు చేసినట్లు వివరించారు. క్రిటి కల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రామకృష్ణ మాట్లా డుతూ ఫేజ్ థెరపీ మొండి ఇన్‌ఫెక్షన్లను తగ్గిం చడంతో పాటు రోగుల వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఇమ్యునోథెరపీగా కూడా ఉపయోగపడు తుందని తెలిపారు.

జీఎంసీలో ప్రావిడెంట్ ఫండ్ కుంభకోణం

- ఉద్యోగి దుర్గాభవానీకి షోకాస్ నోటీసులు జారీ
- అదనపు కమిషనర్ చల్ల ఓబులేసు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థలో ఆర్‌ఐగా పనిచేస్తున్న రేణుక దుర్గాభవానీ నగర అదనపు కమిషనర్ షోకాజ్ నోటీసులు బుధవారం జారీ చేశారు. రవీంద్రనగర్‌లో మున్సిపల్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్న రమాదేవి 2021లో తన పీఎఫ్ ఖాతా నుంచి రూ.8,21,000 డ్రా చేసుకున్నారు. అయితే సదరు సొమ్ము పీఎఫ్ ఖాతాలో విత్ డ్రా చేసుకున్నట్లు పీఎఫ్ సెక్షన్‌లో పనిచేసే రేణుకా దుర్గా భవానీ(ప్రస్తుతం ఆర్‌ఐగా పనిచేస్తున్నారు) పీఎఫ్ ఖాతాలో నమోదు చేయలేదు. సదరు టీచర్ లోన్ తీసుకున్నప్పటికి లోన్ తీసుకోలేనట్లుగా పీఎఫ్ ఖాతాలో కనిపిస్తుంది. ప్రస్తుతం మున్సిపల్ టీచర్లను విద్యాశాఖకు బదిలీ చేయడంతో పీఎఫ్ ఖాతాను సెటిల్ మెంట్ చేసుకునేందుకు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చిన సదరు టీచర్ విష యం తెలుసుకుని నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు అదనపు కమిషనర్ దుర్గాభవానీకి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

అమరేశ్వరాలయ వార్షిక పవిత్రోత్సవాలు ప్రారంభం

అమరావతి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయ వార్షిక పవిత్రోత్సవాలు బుధవారం ఉదయం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు, వేదపండితులు పవిత్రో త్సవాలను మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణలతో ప్రారంభిం చగా దేవస్థాన సహాయ కమిషనర్ రేఖ పర్యవేక్షించారు. ఆధ్యాత్మిక ప్రసంగాన్ని పీసపాటి నాగేశ్వరశర్మ నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి, ప్రధాన, ఉపాలయాలలోని దేవతామూర్తులకు అభి షేకాలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, ప్రధాన కలశస్థాపన చేశారు. సాయంత్రం అగ్నిప్రతిష్టాపన, దీక్షా హోమాలు, మండప దేవతా హవనములు, మండప పూజలు, హారతి మంత్రపుష్పం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు శుక్ర వారం పూర్ణాహుతితో ముగుస్తాయి.



పవిత్రోత్సవాలను ప్రారంభిస్తున్న అర్చకులు, వేదపండితులు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11226, 99854 11220
99852 07026

స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాంసాహార దుకాణాలపై నిషేధం

వినుకొండ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా 15న శుక్రవారం వినుకొండ పట్టణంలో మాంసాహార దుకాణాలను నిషేధించడమైనదని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. అదేవిధంగా జంతువధశాల మూసివేస్తామని, మాంసం వ్యాపారులు, చికెన్ స్టాల్స్, మటన్ స్టాల్స్ చేపల వ్యాపారులు 15న తమ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. కిచిడి హోటల్స్, రెస్టారెంట్స్ వారు మాంసాహార విక్రయాలు నిలిపివేయాలన్నారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలియజేశారు.

ఎడతెరిపి లేని వర్షం

● పొంగి పొర్లుతున్న వాగులు
● చప్టాలపై ప్రవహిస్తున్న నీరు
● రాకపోకలకు తీవ్ర అంతరాయం
● లోతట్టు ప్రాంతాల్లో అధికారుల పరిశీలన

రొంపిచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. విప్పర్లపల్లి, మునమాక, అన్నవరం, మాచవరం, ముత్తనపల్లి, గోగులపాడు సమీపంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మాచవరం, బెహరావారిపాలెం మధ్యలో ఉన్న ఓగేరు వాగుపై నుంచి వర్షపునీరు ప్రవహిస్తోంది. రెడ్డిపాలెం వెళ్ళే మోడల్ పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తాయి. అన్నవరం వద్ద వర్షపు చప్టాను తాకుతూ ప్రవహించింది. వర్షాలతో గ్రామాల్లో జన సంచారం పెద్దగా లేదు.

యడ్లపాడు మండలంలో ...

యడ్లపాడు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జామువరకు 26.4మి.మీల వర్షపాతం నమోదు కాగా బుధవారం పగలు మరో 7 మి.మీల వర్షం కురిసింది. ఇది పల్నాడు జిల్లాలోని మండలాల్లోని సగటు వర్షపాతం 58.6కన్నా తక్కువ అయినప్పటికీ యడ్లపాడు మండలానికి ఎగువన పశ్చిమ, ఉత్తర భాగంలోని మండలాల గుండా వచ్చిన వరద నీటితో మండల పరిధిలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. నక్కవాగుకు వరద పోటెత్తడంతో సొలస-కొత్త సొలస గ్రామాల మధ్యన ఉన్న చప్టాపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. చప్టాపై నుంచి 4 అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయి. వర్షపాతం తక్కువగా ఉండడంతో ప్రస్తుతానికి పంటలకు ఎటువంటి నష్టం లేదని వ్యవసాయాధికారులు వెల్లడించారు.


వర్షాల ప్రభావంపై స్థానికులను అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ సురేష్ నాయక్

ఉధృతంగా కుప్పగంజి, ఓగేరు వాగులు

చిలకలూరిపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట ప్రాంతంలో మంగళవారం రాత్రి నుంచి విస్తారంగా వర్షం కురుస్తున్నది. కుప్పగంజి వాగు, ఓగేరు వాగులు పొంగిపొర్లుతున్నాయి. వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో చిలకలూరిపేట నుంచి వేలూరు, సందెపూడి, తుర్లపాడు గ్రామాలకు, గోవింద పురం, కమ్మవారిపాలెం గోపాలంవారిపాలెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చిలకలూరిపేట వేలూరు మధ్య కుప్పగంజి వాగు వద్ద ముందు జాగ్రత్తగా పోలీసులను కావలాగా పెట్టి రాకపోకలు నిలిపివేశారు.


కుప్పగంజి వాగు వద్ద కాపలాకాస్తున్న పోలీసులు


చప్టాపై ఏర్పడిన భారీ గుంత

చెక్కవాగు చప్టాపై భారీ గుంత

వినుకొండ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన వర్షాల తాకిడికి చెక్కవాగుపై నిర్మించిన చప్టా నేలకూలేలా ఉంది. ఆ ప్రాంతంలో పారిశ్రామికంగా కంది పప్పు మిల్లులతో పాటు రైస్ మిల్లులు, దీపావళి మందుల అమ్మక దుకాణాలు, మీల్‌మేకర్ వంటి తయారీ మిల్లులు అధికంగా ఉండటంతో రాకపోకల తాకిడికి బ్రిడ్జిపై భారీ రంధ్రం ఏర్పడటంతో పాటు సైడ్ గోడలు ఇప్పటికే కూలి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో కారంపూడి రోడ్డు నుంచి బ్రాహ్మణపల్లి, విఠంరాజుపల్లి ప్రాంతాలకు వెళ్లేందుకు రైతులతో పాటు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు చప్టాపై ఏర్పడిన భారీ గుంతతో పాటు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టి రాకపోకలకు వీలు కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.


సొలస-కొత్తసొలస గ్రామాల మధ్య చప్టా పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

లోతట్టు ప్రాంతాల్లో తహసీల్దార్ సురేష్ పర్యటన

వినుకొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల తాకిడికి శివారు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల ఇబ్బందులను గుర్తించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా వినుకొండ తహసీల్దార్ సురేష్‌నాయక్ సిబ్బందితో కలిసి అరుంధతికాలనీ, రజకకాలనీ,బ్రాహ్మణపల్లి ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. వర్షాల తాకిడికి గతంలో చెక్కవాగు ఉధృతంగా పారడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా పరిశీలించినట్లు ఆయన తెలిపారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆకాశంలో మెరుపులు మెరుస్తున్న సమయంలో ఇంటి నుంచి బయటకు రాకూడదని, పిడుగులు పడే అవకాశం ఉండటంతో జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీహరితో పాటు అరుంధతికాలనీ, రజకకాలనీ వాసులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు

చిలకలూరిపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు బుధవారం కోరారు. ఏ సమస్య వచ్చినా 24గంటలు పనిచేసే వ్యవస్థను సిద్ధం చేసినట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో 08647 253994కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ మృతి

నూజెండ్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ వైద్యుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉప్పలపాడు సమీపంలో గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద జరిగింది. మండలంలోని పమిడిపాడులో కూరపాటి వెంకటరావు (46) ఆర్ఎంపీగా సేవలందిస్తూ వ్యక్తిగత పనుల నిమిత్తం మోటారు సైకిల్‌పై వినుకొండకు వచ్చి గ్రామానికి తిరిగి వెళ్తుండగా గుండ్లకమ్మ బ్రిడ్జి సమీపంలో వినుకొండ వెళ్తున్న లారీ ఢీకొనటంతో తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఐనవోలు ఎస్ఐ బీవీ కృష్ణారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య కుసుమత, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ఈపూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఈపూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. ఈపూరుకు చెందిన ఉప్పులూరి ఏసమ్మకు చెందిన గేదె మేత కోసం పొలం వెళ్ళగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. సంఘటన స్థలాన్ని వద్ద సంచార పశు వైద్యశాల ఏడీఏ శ్రీనివాసమూర్తి గేదెకు పోస్టుమార్టం నిర్వహించారు.

డాక్టర్ బాబుల్‌రెడ్డి కన్నుమూత


బాబుల్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో ప్రముఖ వైద్యులు, కమలా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ నంద్యాల కుసుమ హరనాథబాబురెడ్డి (అలియాస్ బాబుల్‌రెడ్డి) బుధవారం మధ్యాహ్నం మృతిచెందాడు. డాక్టర్ ఎన్‌కేహెచ్ బాబుల్‌రెడ్డికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సంతానం. భౌతికకాయాన్ని ఆయన చివరికోరిక మేరకు గుంటూరు మెడికల్ కాలేజీకి అందజేయడం జరుగుతుందని కుమారుడు డాక్టర్ నరసింహారెడ్డి చెప్పారు. డాక్టర్ ఎన్‌కేహెచ్ బాబురెడ్డి కుమారుడు డాక్టర్ నరసింహారెడ్డి నరసరావుపేట ఆర్టీసీ డిస్పెన్సరీలో వైద్య సేవలందజేస్తున్నారు. బాబుల్‌రెడ్డి అకాలమృతికి మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తన ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.

కారుమంచిలో పిచ్చికుక్క స్వైరవిహారం

కారుమంచి (శావల్యాపురం) ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచిలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 గేదెలను కరిచాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి కొనుక్కున్న గేదెలు పిచ్చికుక్క బారినపడి గాయపడడంతో యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పంచాయతీ అధికారులు పట్టించిన కుక్కలను చంపించకుండా మరో గ్రామంలో వదిలిపెట్టడంతో కొత్త కుక్కలు వచ్చి చేరడంతో ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామాల్లో పట్టుకొన్న కుక్కలను మరోచోట వదలకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో రూ.2 .40 లక్షల జరిమానా

నరసరావుపేట లీగల్, ఆగస్టు 13, (ఆంధ్రజ్యోతి), మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపినట్లు నేరం రుజువవడంతో పట్టణానికి చెందిన 24మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10,000 జరిమానా విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఆవుల సలోమి బుధవారం తీర్పునిచ్చారు. ఈ నెలలో మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో 24 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా మొదటి పట్టణం ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి కేసులు నమోదు చేశారు. బుధవారం నిందితులందరినీ కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు పైవిధంగా తీర్పు ఇచ్చింది.

'వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల ప్రవేశాన్ని అడ్డుకోవాలి'

నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయరంగంలో కార్పొరేట్ కంపెనీల ప్రవేశాన్ని అడ్డుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట గాంధీ పార్కు వద్ద క్విట్ కార్పొరేట్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

డీపీఎస్‌లో ఘనంగా కృష్ణాష్టమి

నరసరావుపేట రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించగా, సంప్రదాయ ఆటలు, పాటలు, చిన్నారుల నృత్యాలు అలరించాయి. స్కూల్ చైర్మన్ నాగోతు ప్రకాష్ రావు, స్కూల్ డైరెక్టర్ నాగోతు సవిత , ప్రిన్సిపాల్ రేఖ పులేకర్ అకాడమిక్, నాన్-అకాడమిక్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు ఎన్టీఆర్, కోడెల

● ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

రొంపిచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఆదర్శనీయులు మాజీ సీఎం ఎన్టీఆర్, మాజీ మంత్రి కోడెల శివప్రసాదరావు అని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. మండలంలోని అచ్చయ్యపాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, డాక్టర్ కోడెల శివరామ్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ సినీ, రాజకీయ జీవితంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు ఎనలేని ఖ్యాతి ఉందన్నారు. చరిత్ర సృష్టించి రాష్ట్రానికే కాక దేశానికి కూడా దిశ నిర్దేశం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీని బలోపేతంచేసి మిగిలిన శాసన సభ్యులకు కూడా కోడెల శివప్రసాదరావు ఆదర్శంగా నిలిచారన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ తన లాంటి వారికి డాక్టర్ కోడెల ఆదర్శనీయమని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ఆయనతోనే సాధ్యమైందన్నారు. డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ పల్నాడులో డాక్టర్ కోడెల శివప్రసాదరావు రాజకీయాల్లోకి వచ్చిన తరువాత పెను మార్పులు జరిగాయన్నారు. కార్యక్రమంలో గాడిపర్తి రామాంజనేయులు, వట్టికొండ ఆంజనేయులు, మండలపు వీర రాఘవయ్య, పులుకూరి జగ్గయ్య, మొండితోక రామారావు, జాష్టి శ్రీను, పొనుగోటి సాంబశివరావు, అల్లూరు కోటేశ్వరరావు, ఇంటూరు చిన వెంకటరావు, ఇంటూరి ప్రసాదు, లింగా వెంకటేశ్వర్లు, పల్లెల శివారెడ్డి, అల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శివుని విగ్రహం వద్ద పూజలు

మండలంలోని బుచ్చయ్యపాలెంలో శివుని విగ్రహం వద్ద పూజల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ కోడెల శివరామకృష్ణ బుధవారం పూజల్లో పాల్గొన్నారు. గ్రామంలో వినాయకుడు, కుమార స్వామి, అమ్మవారు, నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు జరిగాయి. మూడు రోజుల నుంచి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పండితులు ఆశీర్వచనం అందజేశారు.


విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, డీసీసీబీ చైర్మన్ మక్కెన, డాక్టర్ కోడెల శివరామ్ తదితరులు

తురుమెళ్ళలో డాక్టర్ కోడెల విగ్రహావిష్కరణ


రొంపిచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తురుమెళ్ళలో మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నేషనల్ అవార్డుకు ఎంపికైన ఫొటో, ఇన్‌సెట్‌లో వంగపల్లి బ్రహ్మయ్య

వినుకొండ ఫొటోగ్రాఫర్‌కు గోల్డ్ మెడల్

వినుకొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 186వ వరల్డ్ ఫొటోగ్రఫీ డే కాంటెస్ట్ నిర్వహించారు. ఈ కాంటెస్ట్‌లో ఫొటో ట్రావెల్ విభాగంలో వినుకొండకు చెందిన ఫొటో గ్రాఫర్ వంగపల్లి బ్రహ్మయ్య తీసిన ప్రకాశం జిల్లా త్రిపురాంతకం 'రథోత్సవం' ఫొటో అవార్డుకు ఎంపికైంది. ఈ నెల 18వ తారీకు ఉదయం 11 గంటలకు విజయవాడలో బాలోత్సవ భవన్‌లో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా.నుకసాని బాలాజీ, సృజనాత్మక సంస్కృతి సమితి సీఈవో, డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఫొటో ట్రావెల్ విభాగంలో ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు, వినుకొండ అసోసియేషన్ అధ్యక్షుడు కేసనపల్లి సుబ్బారావు పలువురు ఫొటోగ్రాఫర్లు బ్రహ్మయ్యను అభినందించారు.

రూ.15.69లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు, కొల్లి బ్రహ్మయ్య, తదితరులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో రూ.15.69 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు 24మంది లబ్ధిదారులకు రూ. 15,69,628 విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, సీనియర్ టీడీపీ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసరావుపేట మున్సిపాలిటీని దేశంలో ప్రథమస్థానంలో నిలుపుతాం

నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మున్సిపాలిటీని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం అన్నారు. నరసరావుపేట పట్టణంలో రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి, సైడ్ కాలవల్లో నీరు పొంగి రోడ్లపైకి చేరడంతో చెత్త రోడ్లపై నిలిచి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు భారీ వర్షాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. సమావేశంలో కమిషనర్ ఎం.జస్వంత్‌రావు, కపలవాయి విజయకుమార్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్‌కుమార్, మున్సిపాలిటీ ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా...

● నాదెండ్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్ర మైన నాదెండ్లలో హరఘర్ తిరంగ ర్యాలీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపరాణి, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో కృష్ణారెడ్డి, కార్యదర్శులు సుబ్బారావు, మారుతీ బాబు, సిబ్బంది శివారెడ్డి పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండలంలోని పెద్దవరం గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి విద్యార్థులు జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఘంటా నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చిన ఆంజనేయులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండలంలోని కంభంపాడు, కొత్త ఉప్పలపాడు ప్రాథమిక పాఠశాలల్లో వినుకొండ రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏరువ వెంకట నారాయణ బుధవారం విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విశ్రాంత ఉపాధ్యాయుడు గాండ్ల నాగేంద్రుడు, లక్ష్మీ సామ్రాజ్యంలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బాజీ, కోశాధికారి కె.నవీన్, ఎ.శ్రీనివాసరావు, సి.కోటేశ్వరరావు, హెచ్‌ఎం శ్రీరాములు, బాలకృష్ణ, కె.రామాంజనేయులు పాల్గొన్నారు.

● శావల్యాపురం: పురుషుల్లో నిరక్షరాస్యులకు మంచివిద్యను అందించేందుకు ప్రభుత్వం ఉల్లాస్-2 అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, దీనిని ఉపాధి హామీ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్-2 అక్షరాంధ్ర పోస్టర్లను వయోజన విద్య అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో కలసి బుధవారం ఆవిష్కరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 10మంది నిరక్షరాస్యులకు ఒక విద్యావలంటీర్‌ను గుర్తించి 100రోజులపాటు మంచివిద్యను అందించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. వయోజన విద్య సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, సీసీ రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వెంకటేశ్వర్లు, చంద్రబాబు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: రాగింగ్‌లో పాల్గొంటే విద్యార్థులకు కఠినమైన శిక్షలు ఉంటాయని అడిషనల్ ఎస్పీ సంతోష్ హెచ్చరించారు. బుధవారం కేసానుపల్లిలోని ఎంఏఎం విద్యాసంస్థలలో రాగింగ్ లేని క్యాంపస్, మత్తు పదార్థాలు లేని సమాజం అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ వెంకటరమణ, ప్రత్యేక శాఖ సీఐ శరత్‌బాబు, ఫార్మసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవితేజ బండ్ల, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఎస్ రామారావు, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బ్రహ్మంచౌదరి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

● నరసరావుపేట లీగల్: పట్టణంలోని వాసవి డిగ్రీ కళాశాలలో బుధవారం మత్తు పదార్థాల నిర్మూలనపై మొదటి పట్టణ పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మొదటి పట్టణ సీఐ ఎంపీ చరణ్, ఎస్ఐ అరుణలు పాల్గొని మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఎం ఏ ఎం కళాశాలలో కూడా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సంతోష్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకటరమణ, ఎస్‌బీ సీఐ శరత్ బాబు, ఎస్ఐలు శామ్యూల్ రాజ్‌కుమార్, కిషోర్, ఫాతిమా, కళాశాల నిర్వాహకులు లావు రామ శేషగిరిరావు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండల కేంద్రమైన ఏపీ మోడల్ స్కూల్‌లో బుధవారం యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని బొల్లాపల్లి పోలీసులు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ సీఐ శోభన్ బాబు, ఎస్ఐలు సమీర్ బాషా, సత్యనారాయణలు పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు.

● రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన సంతగుడిపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ యాంపాటి కోటిరెడ్డి మాతృమూర్తి రాజమ్మ ఈ నెల 12వ తేదీన మృతి చెందారు. కాగా బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

● నరసరావుపేట టౌన్: ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మెగా ఐ క్యాంపు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నరసరావుపేట రోటరాక్ట్ క్లబ్ సహకారంతో నిర్వహించామని చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. ఎంవీరెడ్డి కంటి ఆసుపత్రి డాక్టర్ సృజన కంటి పరీక్షలు నిర్వహించారు.

ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే లైసెన్సుల రద్దు

● మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు

నరసరావుపేట రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ హరిత గ్రీన్ ట్రిబ్యునల్ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఒకసారి వాడి పడవేసే 19 రకాల వస్తువులను పూర్తిగా నిషేధించినట్లు నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు బుధవారం తెలిపారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం శిక్ష భారీ జరిమానా విధిస్తామన్నారు. వ్యాపార లైసెన్సు రద్దు చేస్తామన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని వర్తక వాణిజ్య వ్యాపారులు పరిసర ప్రాంత ప్రజలందరూ పూర్తిగా సహకరించి స్వచ్ఛ నరసరావుపేట సాధించడానికి తోడ్పడాలని ఆయన కోరారు.


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ఎల్వోసీలను అందచేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

31 మందికి రూ.28 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

చిలకలూరిపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పట్టణానికి చెందిన 31 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన రూ.28.13లక్షల విలువైన చెక్కులు, ఎల్వోసీలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం తన నివాస గృహంలో అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు తమ వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వసాయం పొందవచ్చన్నారు. పేదలు తమ వ్యాధులకు సంబంధించిన వివరాలతో దరఖాస్తు చేసిన వెంటనే ప్రభుత్వం వేగంగా ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందచేస్తోందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ సాయాన్ని నిలిపివేసి లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో తీరని శోకం నింపాడని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సాయం పునరుద్ధరించారని ఆయన వివరించారు.

● చిలకలూరిపేట: స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని షిరిడి సాయినాథుని మందిరం ఏడో వార్షికోత్సవంలో ఆలయ చైర్మన్ సీహెచ్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సాయినాధుడికి విభూది భస్మంతో సహస్ర కలశాభిషేకం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహస్రాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ప్రవచకులు డాక్టర్ నూరి నారాయణమూర్తి భక్తులకు శ్రీ సాయినాథుని చరిత్ర గురించి వివరించారు.

రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలకు ఎస్ఎస్ఎన్ విద్యార్థులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ బుధవారం తెలిపారు. తిరుమలశెట్టి రాహుల్, పోలేబోయిన సంజయ్, మెట్టెల లహరి ఎంపికైన వారిలో ఉన్నారన్నారు. ఎంపికైన ఎన్‌సీసీక్యాడెట్స్‌ను కళాశాల అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, ఎన్‌సీసీ ఆఫీసర్ బీఎస్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ శ్రీనివాససాయి, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్స్‌ను అభినందించారు.

నేడు 20 మంది పురప్రముఖులకు సన్మానం: చైర్మన్ రఫాని

చిలకలూరిపేట, ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాలకు చెందిన పట్టణంలోని 20మంది ప్రముఖులకు గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఘన సన్మానం చేస్తున్నట్టు మునిసిపల్ చైర్మన్ బుధవారం తెలిపారు. కౌన్సిల్ సభ్యుల నిర్ణయం మేరకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

దేవాలయంలో షెడ్డు ప్రారంభం

నాదెండ్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాతులూరులోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నిర్మించిన షెడ్డును వినుకొండ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కుమారుడు బొల్లా గిరి బాబు బుధవారం ప్రారంభించారు. రూ.6లక్షల ఆర్థికసాయాన్ని షెడ్డు నిర్మాణానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో గొట్టిపాటి శ్రీనివాసరావు, వేజెండ్ల శ్రీనివాసరావు, శివ నాగేశ్వరరావు, ఐనవోలు హనుమంతరావు, కిషోర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఏపీఎంగా రామారావు బాధ్యతల స్వీకరణ

శావల్యాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల సమాఖ్య కార్యాలయంలో ఇన్‌చార్జి ఏపీఎంగా క్లస్టర్ సీసీ అబ్బూరి రామారావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ బదిలీల్లో ఏపీఎం వాసుబాబును నర్సరావుపేట జిల్లా కార్యాలయానికి బదిలీ చేయడంతో వినుకొండ ఏపీఎం రామాంజనేయులుకు ఇక్కడ అదనపు బాధ్యతలు అప్పగించారు.